# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి :14 | సంచిక : 288 | మంగళవారం 14-10-2025 | పేజీలు : 12 | వెల-3




## క్రీడలకు అధిక ప్రాధాన్యం

హోం మంత్రి వంగలపూడి అనిత - మంగళగిరిలో జాతీయ స్థాయి - పోలీస్ వెయిట్ లిఫ్టింగ్, యోగా పోటీలు ప్రారంభం



## తెలంగాణ ఇస్తోంది.. మేమూ ఇస్తున్నాం

కాంట్రాక్టర్స్ ఓవర్‌హెడ్స్-ప్రాఫిట్స్‌పై ఏపీ ట్రాన్స్‌కో వివరణ



## నేడు కోస్తాలో అతిభారీ వర్షాలు

సీమలో పలుచోట్ల భారీ వర్షాలు - 15-16నాటికి పూర్తిగా నిష్క్రమించనున్న నైరుతి- ఈశాన్యరుతుపవనాల రాకకు అనుకూలంగా వాతావరణం - ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోకి నీరు... నిలిచిన ఓపీ సేవలు 2లో

కోస్తాంధ్ర, దక్షిణ తమిళనాడుకు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో వేర్వేరుగా ఉపరితల ఆవర్తనాలు ఏర్పడ్డాయి. వీటి ప్రభావంతో సముద్రం నుంచి తేమగాలులు కోస్తాంధ్రపైకి వీయడంతో ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకూ విస్తారంగా వర్షాలు కురిశాయి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏలూరు జిల్లా లింగపాలెంలో 74.25, చింతలపూడిలో 68.75, బాపట్లలో 62.5, విజయనగరం జిల్లా పులిగుమ్మిలో 61, కృష్ణా జిల్లా




- నేటితో ముగిసిన పాలకవర్గ పదవీకాలం
- హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ 2లో
- అర్బన్ బ్యాంకుపై కాంగ్రెస్ నేతల ఆశలు



## ధాన్యం రైతులకు భరోసా



## ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్

ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం

కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి

నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు 2లో

కర్నూలులో త్వరలో నిర్వహించే 'సూపర్ జీఎస్టీ' ఈవెంట్‌కు ఆహ్వానం

25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు



# కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి

కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి: చంద్రబాబు

అప్పుడే నంబర్ వన్ ఎకానమీగా భారత్

ఆంధ్రప్రదేశ్ దానికి ఇంజన్‌గా ఉంటుంది

అమరావతి అభివృద్ధి యాత్ర మొదలు

రాయపూడిలో సీఆర్‌డీఏ భవంతి ప్రారంభం

రాజధాని మాస్టర్ ప్లాన్‌లో తొలి భవనమిది

క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ ఎనర్జీ వ్యాలీ,ఏఐ డేటా సెంటర్‌తో మరింత ముందుకు

రాజధాని రైతుల త్యాగాలు, ఆడబిడ్డల అవమానాలు మరచిపోను

త్వరలో రైతులతో ప్రత్యేక భేటీ: సీఎం 2లో




## నేడే గూగుల్‌తో ఒప్పందం

ఏఐ సిటీగా మారనున్న వైజాగ్! - బాబు బ్రాండింగ్, లోకేశ్ కృషితో అతిపెద్ద పెట్టుబడి 2లో



## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

విద్యార్థులకు అందే సేవలకు యాప్‌లు

వసతి గృహాల నిర్వహణకు రూ.60 కోట్లు 2లో

విద్యార్థులు, ఉద్యోగులకు బయోమెట్రిక్

ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

# కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి

'ఒక్కసారి జరిగిన తప్పునకు రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2047 వరకూ కూటమి ప్రభుత్వం ఉండాలన్నారు. అప్పుడే భారతదేశం ప్రపంచంలో నంబర్ వన్ ఎకానమీగా ఆవిర్భవిస్తుందని.. దానికి ఆంధ్రప్రదేశ్ ఇంజన్‌గా ఉంటుందని చెప్పారు. అందుకే పవన్ కల్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నామన్నారు. రాయపూడిలో నిర్మించిన ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు.. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ.. రాజధాని రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. సీఆర్‌డీఏ, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్, పురపాలక శాఖకు సంబంధించిన అన్ని విభాగాలూ ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా నిర్మించిన ఈ భవనంలో వాటన్నిటినీ ఆయన పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. ఐదేళ్లపాటు వారు. మహిళలు పడ్డ కష్టాలు, ఎదుర్కొన్న అవమానాలను చూశానని.. వారి ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం కల్పించేలా తోడ్పాటునందిస్తానని భరోసా ఇచ్చారు. తన ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసం, వారి భవిష్యత్ కోసమేనని స్పష్టం చేశారు. ఇంకా ఏమన్నారంటే...

**ఎక్కడా లేని నగరంగా..** ఒక్క రూపాయి కూడా ప్రజాధనం ఖర్చు చేయకుండా నిర్మించే స్వీయ ఆదాయార్జన నగరం అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్‌లోని తొలి భవనమైన సీఆర్‌డీఏ కార్యాలయాన్ని ఈ రోజు ప్రారంభించుకున్నాం. ఇది ఆరంభం మాత్రమే! ఇక రాజధాని అభివృద్ధి యాత్ర మొదలైంది. అమరావతికి క్వాంటం కంప్యూటర్‌ను తీసుకొచ్చా. గ్రీన్ ఎనర్జీ వ్యాలీని తీసుకొస్తున్నా. ఏఐ డేటా సెంటర్ తెస్తున్నా! అప్పుడు హైటెక్ సిటీ తెస్తే.. అవహేళన చేశారు. ఇప్పుడు రాజధాని విషయంలోనూ అవహేళన చేస్తున్నారు. కానీ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టను తయారు చేసుకుని అమరావతిని నిర్మిస్తున్నాం. ప్రజా రాజధాని అమరావతిని ప్రపంచంలో ఎక్కడా లేని నగరంగా తీర్చిదిద్దుతా! అది భవిష్యత్ నగరం! ఇందుకు కారణమైన రైతులు, ఆడబిడ్డలను ఎప్పటికీ మర్చిపోను. అందుకే ఆ వేంకటేశ్వరస్వామిని ప్రతి రోజూ దేవతల రాజధాని లాంటి రాజధానిని, రాష్ట్రాన్ని నిర్మించే అవకాశాన్ని ఇవ్వాలని వేడుకుంటున్నా. అమరావతికి స్థల బలం బలంగా ఉంది. అందుకే గత ప్రభుత్వం ఐదేళ్లపాటు వేధించినా దీటుగా నిలబడింది. రాజధాని కోసం మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు. అనేక ఉద్యమాలు చేశారు. వారు పడ్డ అవమానాలు, పడ్డ బాధలు నేను ఎప్పటికీ మరిచిపోలేను. అందుకే రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను. ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరచిపోవద్దు. రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా.. రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తా. అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇక్కడికే వస్తోంది.

**భూములు అమ్ముకోవద్దు..** రాజధాని ప్రాంత ప్రజలు భూములు అమ్ముకోవద్దు. గతంలో నేను సైబరాబద్‌లో వాళ్లకూ అదే చెప్పా. హైదరాబాద్‌లో 9 మునిసిపాలిటీలు కలిపి ఒక వడ్డాణంలా ఔటర్ రింగ్ రోడ్ వచ్చింది. అప్పుడు రాయదుర్గంలో ఎకరా లక్ష ఉండే భూమి ఇప్పుడు ఎకరా 170 కోట్లు పలుకుతోంది. అదీ అభివృద్ధి ఫలమంటే.. అందుకే ఇక్కడ కూడా భూములు అమ్ముకోవద్దు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదు. ఒక పక్క 30, 40 లక్షలు ఎకరాలు సాగు చేసే కృష్ణానది. ఇక్కడేమో బంగారం పండే భూములు.. పచ్చదనం అద్భుతంగా వస్తుంది. అంటే బ్లూ, గ్రీన్ సిటీగా ఉంటుంది. హైదరాబాద్‌లో రోడ్ కింద పైప్ లైన్ వేస్తారు. అది పగిలితే రోడ్‌పై నీరు ఉంటుంది. అందుకే ఇక్కడ అన్నిటికి ప్రత్యేక దక్టులు ఏర్పాటు చేశాం. ఫ్యూచర్ సిటీ అమరావతి. రాజధాని నుంచి 7 రోడ్లు నేరుగా ఇతర రాష్ట్రాలకు వెళ్తాయి. కాబట్టి రైతులెవరూ భూములు అమ్ముకోవద్దు.

**దారి చూపిన రైతులు..**

సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు. మనమే తెచ్చాం. సక్సెస్ చేశాం. అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాక మొదటిగా సీఆర్‌డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది. నాకు సంతోషంగా ఉంది. ఇది ఆరంభం మాత్రమే! త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం.

# నేడే గూగుల్‌తో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు మంగళవారం ఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదరనుంది. విశాఖపట్నంలో రూ.88,628 కోట్ల (పది బిలియన్ డాలర్ల)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో ఎంఓయూ కుదరనుంది. దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుకు "గూగుల్ ఏఐ హబ్" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో శ్రీకారం చుట్టనుంది. ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హొటల్‌లో ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఎంఓయూపై సంతకాలు చేయనున్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా రికార్డు సృష్టించబోతోంది. రాష్ట్రచరిత్రలో మైలురాయిగా నిలువబోతోంది. ఏపీని ఏఐ ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. మంత్రి లోకేశ్ గతేడాది అక్టోబరు 31వ తేదీన అమెరికా పర్యటన సందర్భంగా శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో జరిపిన చర్చల్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఆ తర్వాత గూగుల్ ప్రతినిధులతో పలుదఫాలుగా జరిగిన చర్చలు కార్యరూపం దాల్చాయి. దీని ద్వారా దేశంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధిలో ఏపీ కీలక నాయకత్వం వహించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గూగుల్ రాబోయే అయిదేళ్లలో (2026-2030 మధ్య) సుమారు రూ.88,628 కోట్ల(10 బిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతి పెద్ద ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువత కోసం ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు. ఈ ఏఐ హబ్ ద్వారా విశాఖకు మరిన్ని గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముంది.

తద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో విశాఖ ప్రధాన కేంద్రంగా మారుతుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాల అమలు ద్వారా ఏపీని జాతీయ స్థాయి ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నాన్ని ఏఐ సిటీగా మార్చబోతోంది. ఇక్కడ ఏర్పాటుచ్చేస డేటా సెంటర్ ద్వారా గూగుల్ భారత్‌లో ఏఐ ఆధారిత ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయనుంది. ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి.. విశాఖను భారతదేశ ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కేంద్రంగా గూగుల్ నిలబెడుతుంది. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచ్చేస విధంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్‌డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్లలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా. ఈ ప్రాజెక్టును వేగవంతంగా ప్రారంభించడానికి వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్, ఆధునిక మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్లగ్-అండ్-ప్లే వసతులను ఏపీ ఎకనమిక్ డెవల్‌పమెంట్ బోర్డు, ఐటీ శాఖలు సమన్వయంతో అందించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

# ఎక్స్‌టెన్షనా... ఎన్నికలా....!

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలపై సస్పెన్స్ కొనసాగుతోంది. 2017 ఏప్రిల్‌లో పాలకవర్గ పదవీకాలం ముగిసింది. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించకుండా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్‌చార్జి పాలకవర్గాన్ని నియమించింది. ప్రస్తుత 13 మందితో కూడిన ఇన్‌చార్జి పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగిసింది. అర్బన్ బ్యాంకు ఎన్నికలు, సభ్యత్వాలపై హైకోర్టులో వేసిన కేసులపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. బ్యాంకు సభ్యులు, ఖాతాదారుల్లో తీర్పు కోసం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. పాలకవర్గ ఎన్నికలను నిర్వహించేందుకు సహకార చట్టం ప్రకారం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**9,300 మంది సభ్యులకు ఓటు హక్కు** కరీంనగర్ ప్రధాన కేంద్రంగా ఉన్న అర్బన్ బ్యాంకుకు జగిత్యాల, గంగాధరలో శాఖలు ఉన్నాయి. ఈ బ్యాంకులో 9,300 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఓటరు జాబితాతోపాటు ఇతర ఏర్పాట్ల ప్రతిపాదనలను ఇప్పటికే సహకార శాఖకు అధికారులు పంపించారు. బ్యాంకు సభ్యుడు ఒకరు ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జి పాలకవర్గాన్ని రద్దు చేసి, అధికారులతో ఇంచార్జి కమిటీ వేసి పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టులో కేసు వేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపి 10 వారాల్లో ఎన్నికలు నిర్వహించాలని రెండు నెలల క్రితం కోర్టు అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు ఓటరు జాబితాతోపాటు ఎన్నికల ప్రపోజల్స్‌ను సహకారశాఖకు, కోర్టుకు సమర్పించారు.

**పలు కేసులు.. వివాదాలు** 2007-17 వరకు అధికారంలో ఉన్న పాలకవర్గ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వాలు ఇవ్వడమే కాకుండా ఓటరు జాబితాదిద్దడం వంటి అవకతవకలకు పాల్పడ్డాడని డీసీవోకు ఫిర్యాదు చేశారు. వారిపై చర్య తీసుకోవడంతోపాటు వారి సభ్యత్వాలను రద్దు చేయాలని కోరారు. విచారణ జరిపిన అధికారులు గత పాలకవర్గంపై చర్యతీసుకోవాలంటూ ప్రస్తుత ఇన్‌చార్జి కమిటీకి సూచించారు. డీసీవో ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఒకరు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు నాలుగు వారాల్లో గత పాలకవర్గంపై చర్య తీసుకోవాలని ఆదేశించింది. గత ఆగస్టు 27న బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. ఆ రోజు సభకు కోరం సభ్యులు హాజరుకాక పోవడంతో వారంరోజులు వాయిదా వేశారు. తిరిగి సెప్టెంబరు 3న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కోర్టు ఆదేశాల మేరకు గత పాలకవర్గంలోని 15 మంది సభ్యత్వాలను రద్దు చేస్తూ తీర్మానించారు. కోరంకు సరిపడా సభ్యులు రాక పోవడంతో సభ జరుగలేదని, వారి సభ్యత్వాల రద్దు ఎలా చేస్తారంటూ డీసీవో ఆ తీర్మానంపై చర్యలు తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారు. బ్యాంకు బైలా ప్రకారం వాయిదా వేసిన సమావేశాన్ని వారంరోజుల్లో తిరిగి నిర్వహిస్తే కోరం లేకున్నా నిర్ణయం తీసుకునే అధికారముందని, ఈ సమావేశంలో గత పాలకవర్గ సభ్యులు కూడా పాల్గొని ప్రసంగించారని, సభ జరుగలేదనడం సరికాదంటూ పాలకవర్గం తప్పుబట్టింది. పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి డీసీవో నిర్ణయాన్ని తప్పుపడుతూ సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుత పాలకవర్గానికి చెదిన 15 మంది సభ్యులు తమ పేర్లను ఓటరు లిస్టులోనుంచి తొలగించ,డం అక్రమమంటూ కోర్టులో మరొక కేసు వేశారు. ఇలా నాలుగు కేసులతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ కేసులన్నింటిపై విచారణ జరిపిన కోర్టు మంగళవారం తీర్పు ఇచ్చే అవకాశముందని, కోర్టు తీర్పు ఇస్తే ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించక పోవడంబ్యాంకుపై ప్రభావం పడుతోందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అటు సభ్యులు కోరుతున్నారు. ఎన్నికలు నిర్వహించడం, ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం పొడగించడం లేదా కొత్త కమిటీని నియమించడం మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుపై ఆధారపడి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ధాన్యం రైతులకు భరోసా

'రైతులకు సహాయం, భరోసా, నమ్మకం కలిగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ధాన్యం కొనుగోలు చేసిన కేవలం 5 నుంచి ఆరు గంటల్లోనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామ'ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం శ్రీకాకుళంలో ఉత్తరాంధ్రలో ఆరుజిల్లాలకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, వివిధ రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు.. శాఖలో సాంకేతికతతో కూడిన సంస్కరణలను చేపడుతున్నామని తెలిపారు. రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**తూకంలో మోసం.. అలసత్వంపై హెచ్చరిక** 'ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం అయితే ఉపేక్షించేది లేద'ని రైస్‌మిల్లర్లను, అధికారులను మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. రైతుల వద్ద 80కిలోల తూకం ఉన్నచోట 75 కేజీలుగా నమోదు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని.. వారికి అన్యాయం చేయొద్దని స్పష్టం చేశారు. తేమ శాతం పరీక్షల్లో ఏకరూపత కోసం రైతుసేవా కేంద్రాలు, రైస్‌మిల్లుల వద్ద ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. **యాభై లక్షల టన్నుల కొనుగోళ్లతో..** విలేకరులతో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. 'ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి చరిత్ర సృష్టించబోతున్నాం. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలలో గతంలో 11.45 లక్షల టన్నులు కొనుగోలు చేయగా.. ఈ సారి లక్ష్యాన్ని 13 లక్షల టన్నులకు పెంచాం. గతంలో కొనుగోళ్లు మిల్లుకే పరిమితమయ్యాయి. కానీ మా ప్రభుత్వం రైతులకు నమ్మకమున్నచోట ధాన్యం విక్రయించే వెసులుబాటును తీసుకువచ్చింది. నూరుశాతం రాయితీపై టార్పాలిన్‌లను అందజేస్తాం. ఉత్తరాంధ్రలో వారం రోజుల్లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. రైస్ మిల్లర్ల కోసం ఈ ఏడాది 1:2 నిష్పత్తిలో బ్యాంకు గ్యారెంటీలను తీసుకుంటామ'ని చెప్పారు. 'అకాల వర్షాలతో రైతులు తక్కువ ధరకే ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి లేకుండా కనీస మద్దతు ధర కల్పిస్తాం. రాష్ట్రంలో 41వేల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, 400కు పైగా వసతిగృహాలలో మంచి బియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందించడం కూటమి ప్రభుత్వానికి మరింత ప్రతిష్టను, సంతృప్తిని ఇస్తోంది.

## ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రజలే కేంద్రంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల విషయంలో ప్రధాని నాయకత్వాన్ని అభినందించినట్లు ఆయన చెప్పారు.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

సంక్షేమ శాఖల వసతి గృహాల్లో అత్యవసర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాల్లో డైట్ చార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి ఈ నిధులు సమకూర్చింది. హాస్టళ్లకు కేటాయించిన ఈ నిధులకు సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపున (ఫేషియల్ రికగ్నిషన్)కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయి సమాచారంతోపాటు జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**హాస్టళ్ల నిర్వహణ సమాచారం డాష్‌బోర్డులో..** హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హాస్టళ్లలోని సౌకర్యాలు, వాటి నిర్వహణపై పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని చెప్పారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచూ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిపలు, సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, నిర్మాణ, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు అవసరమైన మొత్తానికి సంబంధించిన ప్రణాళికను సమర్పించాలని సీఎస్ రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌లకు సీఎం సూచించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి అవసరమైన రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి ఎడ్‌టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని చెప్పారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలన్నారు. సమీక్షకు ముందు సవ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆలిండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, యోగా పోటీలను మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. తొలుత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు, బెలూన్లను ఎగురవేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. డీజీపీ హరీషకుమార్ గుప్తా, డీఐజీ కేకేఎన్ అంబురాజన్, స్పోర్ట్స్ ఐజీ కేవీ మోహనరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు కోస్తాలో అతిభారీ వర్షాలు

ఉయ్యూరులో 60.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం ఎనిమిది గంటల వరకు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ, అనకాపల్లి నుంచి నెల్లూరు జిల్లా వరకూ, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు కోస్తా, రాయలసీమల్లో ఎక్కువచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా సోమవారం దేశంలో అనేక ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించాయి. ఈశాన్య రుతుపవనాల ఆగమనానికి అనుకూలంగా దక్షిణాదిలో గాలుల దిశ మారింది. ఈనెల 15 లేదా 16వ తేదీన దేశం నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా వైదొలుగుతాయని, అదే సమయంలో ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించనున్నాయని ఇస్రో వాతావరణ నిపుణుడు తెలిపారు.

**ఏలూరు జిల్లాలో కుంభవృష్టి** సోమవారం తెల్లవారుజాము నుంచి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. ఏలూరు నగరంలో రహదారులన్నీ జలమయం అయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ విభాగంలోకి నీరు చేరడంతో సేవ లు నిలిచిపోయాయి. ఆస్పత్రి ఎదుట డ్రెయిన్ ఫుట్‌పాత్‌పై సిమ్మెంట్ దిమ్మలు లేకపోవడంతో డ్రెయిన్‌లో పడి ఇద్దరు గాయపడ్డారు. జిల్లాలో అత్యధికంగా కొయ్యలగూడెం మండలంలో సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 91.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కన్నాపురం వద్ద తూర్పు, పడమటి కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

**భారీ వర్షం... వరిసాగుకు గండం** పశ్చిమ గోదావరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఉండి, పాలకొల్లు, ఆకివీడు, భీమవరం పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. వరిసాగు ఈనిక దశలో ఉన్నందున వర్షం గండంగా మారింది. ఈదురుగాలులు లేనందున ఎక్కడా నష్టం వాటిల్లలేదు. వర్షపు నీరు చేలల్లోకి భారీగా చేరింది. జిల్లాలో 2 లక్షల ఎకరాల సాగు ఈనిక, పొట్ట వివిధ దశల్లో ఉంది. ఈ సమయంలో వర్షాలు నష్టం చేస్తాయని రైతులు ఆందోళనలో ఉన్నారు.

## తెలంగాణ ఇస్తోంది.. మేమూ ఇస్తున్నాం

తెలంగాణ ట్రాన్స్‌కో కూడా కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్స్ ఓవర్‌హెడ్స్-ప్రాఫిట్స్ (సీవోపీ) కింద టెండరు మొత్తానికి అదనంగా 14 శాతం చెల్లిస్తోందని, దానిని అనుసరించే తాము కూడా అమలు చేస్తున్నామని ఏపీ ట్రాన్స్‌కో అధికారులు వివరణ ఇచ్చారు. 'ఆ నిర్ణయం ఖరీదు రూ.300 కోట్లు' శీర్షికన ఆదివారం (12న) 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై వారు స్పందించారు. అయితే తెలంగాణ ట్రాన్స్‌కో ఎస్ఎస్ఆర్ (స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్) ధరలనే ఇక్కడా అమలు చేస్తున్నారా అంటే సమాధానం లేదు. అక్కడి కన్నా ఇక్కడి ఎస్ఎస్ఆర్ ధరలు 20 శాతం అధికంగా ఉన్నాయి. 2020 నుంచి 2024 వరకు కొవిడ్ మహమ్మారి కారణంగా భారీ ప్రాజెక్టులేవీ చేపట్టలేదని.. అందుకే సీవోపీని పునరుద్ధరించడంపై దృష్టి సారించలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే ఆ నాలుగేళ్లలో ఏటా ట్రాన్స్‌కో రూ.2 వేల కోట్లకు తగ్గకుండా భారీ టెండర్లు పిలిచింది. అయినా 2021లోనే ముగిసిపోయిన కొవిడ్‌ను 2024 వరకు సాకుగా చూపడం.. తప్పును కప్పిపుచ్చుకునేందుకేనన్నది స్పష్టమవుతోంది. ట్రాన్స్‌కో పిలిచే టెండర్లకు కాంట్రాక్టర్ల నుంచి స్పందన లేకపోవడం వల్లే సీవోపీ ఇస్తున్నామని చెప్పడం కూడా హాస్యాస్పదం. 2019-2024 వరకు అధికశాతం టెండర్లు తక్కువకు పడగా.. 2024 నుంచి పిలిచిన టెండర్లలో ఎక్కువ ఎక్సెస్‌కు పడడం గమనార్హం. కొన్ని టెండర్లు ఏకంగా 11 శాతం ఎక్కువకు పడిన దాఖలాలూ ఉన్నాయి.

# కల్తీ మద్యం మాఫియా: కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ 'ధర్నా' అస్త్రం!






## 'నకిలీ మందుతో ప్రజల ప్రాణాలు తీస్తున్న టీడీపీ' కర్నూలు ఎక్సైజ్ కార్యాలయం వద్ద కాటసాని ఫైర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్తీ మద్యం దందాపై రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారంటూ ఆరోపిస్తూ, నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలులోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద సోమవారం భారీ ధర్నా జరిగింది.పార్టీ నాయకులు, మహిళలతో కలిసి కాటసాని రాంభూపాల్ రెడ్డి మద్యం బాటిళ్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

**ప్రభుత్వంపై కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**ఆగ్రహం:** ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కల్తీ మద్యం మాఫియా పట్ల కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు."ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తుతున్నారు. ఎక్కడికక్కడ నకిలీ ఫ్యాక్టరీలను పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి అమ్ముతూ అడ్డంగా వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్న దారుణమైన మాఫియా కథ ఇటీవలే బయటపడింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువులో బయటపడిన టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. దీని వెనుక ఎంత విస్తారమైన మాఫియా ఉందో అర్థమవుతోంది," అని కాటసాని ఆరోపించారు.

**టీడీపీపై నేరుగా ఆరోపణలు:**"నకిలీ బాటిళ్లు, పర్ఫెక్ట్ సీళు,, లేబుళ్లతో నడుస్తున్న ఈ దందాను కాకలు తీరిన మాఫియా ముఠాలు మాత్రమే చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెలుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాగా కొనసాగుతోంది," అని ఆయన స్పష్టం చేశారు.

**డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నారు:** కల్తీ మద్యం ఆధారాలతో దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం 'డైవర్షన్ గేమ్స్' ఆడుతోందని కాటసాని విమర్శించారు. "నిందితులను కాపాడటానికి, జయచంద్రారెడ్డి, ఇతర నిందితులు ఎవరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్సార్‌సీపీ కోవర్టులు అని ప్రచారం చేస్తున్నారు. అడ్డంగా దొరికితే వైయస్సార్‌సీపీ కోవర్ట్ అంటారు, దొరక్కపోతే చల్లగా ఈ దందా నడుపుకుంటూ పోతాడు," అంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే... కల్తీ ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో, బెల్టుషాపుల్లో సోదాలు చేసి, సప్లై చైన్‌ను బ్రేక్ చేసేదని ఆయన డిమాండ్ చేశారు. రూ.10 ఖర్చుతో తయారవుతున్న ఒక్క బాటిల్ వెనుక రూ.90 లాభం వస్తోందని, ఇది వేలాది కోట్ల దందా అని, ఇందులో పై నుంచి కింది స్థాయి వరకు అధికారులు, రాజకీయ నాయకులు పంచుకుంటున్నారని ఆరోపించారు. చివరగా, రూ.99 చీప్ లిక్కర్‌ను ఉద్దేశపూర్వకంగా నియంత్రించి, వాటి స్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా మాఫియాకు సౌలభ్యం కల్పిస్తున్నారని పేర్కొంటూ, ఈ అంశంపై త్వరలోనే మరింత సమగ్ర వివరాలతో ప్రజల ముందుకు వస్తామని కాటసాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.






# శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీకి జాతీయ స్థాయిలో విశిష్ట గౌరవం!



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13. పల్లె వెలుగు** :నంద్యాల: ఎడుస్కిల్స్ సంస్థ నిర్వహించిన ఎడుస్కిల్ల విర్చ్యువల్ ఇంటర్నిషు లో, నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ ఆల్ ఇండియా ర్యాంకింగ్స్‌లో 6వ స్థానం సాధించింది. ఈ ర్యాంకింగ్స్‌ను ఏఐసీటే మరియు నేషనల్ ఇంటర్న్షిప్ పోర్టల్ మద్దతుతో ఎడుస్కిల్స్ ప్రకటించింది.ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ కహార్ట్ 10, 11 మరియు 12 (అక్టోబర్ 2024 నుండి జూలై 2025 వరకు)లో విద్యార్థులు అత్యధికంగా వర్చువల్ ఇంటర్న్షిప్‌లను విజయవంతంగా పూర్తి చేయడం ఆధారంగా ఈ ర్యాంకింగ్ నిర్ణయించబడింది. శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ కాలేజీ విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, మరియు కెరీర్ డెవలప్మెంట్ సెల్ చురుకైన కార్యక్రమాల ఫలితంగా ఈ జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. ఈ విజయంతో మా సంస్థ ప్రతిష్ఠ మరింత ఎత్తుకు చేరుకుంది" అన్నారు.శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల అఖిల భారత స్థాయిలో ఇంటర్న్షిప్‌ల విభాగంలో 6వ స్థానం సాధించినందుకు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గారు అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కూడా ఈ కళాశాల 5వ స్థానం సాధించిన విషయం గుర్తుచేసుకుంటూ, ఈ విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపల్ గారికి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరహా విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయని, రాబోయే సంవత్సరాల్లో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ జే. డేవిడ్ సుకీర్తి కుమార్ తెలిపారు ఎడుస్కిల్స్ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో మా విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.

## ప్రధాని మోదీ జిల్లా పర్యటన విజయవంతం కావాలని హోమం చేపట్టిన బిజెపి నాయకులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 13** ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా కు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపర్ జిఎస్టి ,సూపర్ సేవింగ్స్ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హోమం మరియు రుద్ర హోమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హోమం ప్రధాని మోదీ మన జిల్లా పర్యటన విజయవంతం కావాలని దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని వారు చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజ దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, దయాసాగర్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, మరియు ముఖ్యమైన కార్యకర్తలు.. శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి, ఈరన్న నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి మరియు కార్యకర్తల



# కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి

## ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు.. సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు..ప్రతి యొక్క టీమ్ చేస్తున పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..... ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు.. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు.. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

## తుని కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్.. ఆర్థిక సహాయం



**వెల్దండ, అక్టోబర్ 13,**వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే. మహేష్(31) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. మహేష్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు అతని అకాల మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. మహేష్ కుటుంబానికి అండగా నేనున్నానంటూ మాజీ వైస్ ఎంపీపీ కమ్మగోని.వెంకటయ్య గౌడ్ పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేల రూపాయలను మహేష్ భార్య కు అందజేశారు. అతనికి భార్య,ముగ్గురు కుమారులు వున్నారు.మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పోలే అశోక్, పోలే తిరుపతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్..

## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ,,,,,,,,,

## గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరికలు,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 13** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి , తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది టీడీపీలో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి భారీ గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భజన సామాగ్రి అందజేసిన.. గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 13, పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో భజన కారులకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి భజన సామాగ్రిని బి.ఆర్.ఎస్.పార్టీ యువ నాయకులు భర్కం.గణేష్ ద్వారా అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా గ్రామంలో జరిగే భజన కార్యక్రమాలకు కావలసిన భజన సామాగ్రిని అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుల. శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, గిరి, బాలయ్య, మెండే. ఈదన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులను రద్దు చేయాలి

## ఆదోని వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ ఎక్సేంజ్ సిఐ కి వినతి పత్రం అందచేత

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 13** రాష్ట్రంలో జరుగుతున్నటువంటి కల్తీ మద్యం బెల్ట్ షాపులను నివారించాలని సోమవారం ఆదోనిలో వైఎస్ఆర్సిపి నాయకులు ర్యాలీ నిర్వహించి స్థానిక ఎక్సేంజ్ సిఐ కి వినతి పత్రం అందజేశారు వైఎస్ఆర్సిపి జిలా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బి దేవాలు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి కల్తీ మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలని మరి గతంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వస్తే ప్రజలకు నాణ్యమైన మద్యం అందిస్తామని తక్కువ ధరలకే మద్యం ఇస్తామని అబద్ధాలు చెప్పి ఈరోజు చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నది ఏమిటి కల్తీ మద్యంతో రాష్ట్రంలో అనేక పేదల ప్రాణాలు పోతా ఉంటే బెల్ట్ షాపులు ప్రతి గ్రామానికి తమ కార్యకర్తలకి ఇస్తూ పేదలకు మంచి పరిపాలన అందిస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపాదనే లక్ష్యంగా చేసుకొని కల్తి మధ్యాన్ని ప్రోత్సహిస్తూ పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ కాలేజీలు తెస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలకు అన్ని విధాలుగా కష్టాలు గురి చేస్తున్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు రైతులకైతేనేమి కార్మికులకైతేనేమి ఉద్యోగ సంఘాలకు అయితే నేమి ఇలా అన్ని వర్గాలను అధికారాన్ని అడ్డుపెట్టుకొని వ్యవస్థలన్నీ నాశనం చేస్తున్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు అధిక వర్షాలతో రైతులంతా ఇబ్బంది పడుతున్నారు వారికి గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతుంటే అక్రమ బెల్ట్ షాపులు పెట్టి వారిని మరింత కష్టాలకు గురి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తూ ఊరికనే పరిస్థితి లేదు కచ్చితంగా రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు మరి ఈరోజు డిప్యూటీ సీఎం అయినటువంటి పవన్ కళ్యాణ్ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు ఇంత కల్తీ మద్యం ఏరులై పాడతా ఉంటే మరి బిజెపి పెద్దలు ఏం చేస్తున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలి ప్రజలందరూ కూడా ఎక్కడకక్కడే నిలదీసి రోజులు త్వరలో ఉన్నాయని ఈ ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు ఉధృతం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి ఫయాజ్ ఏసోబు సునర్ ఖాదర్ హమాద్ భాషా తాయన్న రామకృష్ణ గంగాధర్ ఇర్ఫాన్ భాష దినేష్ లక్ష్మన్న దేవదాస్ హనుమేష్ నాగరాజ్ సిద్ధ దానం రామకృష్ణ రాయుడు హాజీ భాష వీరాంజి శాంతా పరిగెల నారాయణ మల్లీ ఆర్ వి బాబు భవాని ప్రసాద్ అశోక్ లక్ష్మీ రాజేశ్వరరావు వేణు చలపతి హరి బాసు కిరణ్ ఉదయ్ చిన్న తార్నాథ్ సైపుల్ల తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు వల్ల మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా

సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ,నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్‌లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రారంభ మ్యాచ్ తొలుత ములుగు,ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ,ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి.. పెరుమాండ్ల సురేష్






**తలకొండపల్లి, అక్టోబర్ 13, పల్లె వెలుగు దినపత్రిక:** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన గట్టు శ్రీశైలం ముదిరాజ్ షాద్ నగర్ మెయిన్ రోడ్డు కు ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన అభిరుచి గ్రాండ్ రెస్టారెంట్ హోటల్ ని ప్రారంభించడం జరిగింది. హోటల్ నిర్వహకుడి ఆహ్వానం మేరకు మండల యువ నాయకులు పెరుమాండ్ల సురేష్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వంట మాస్టర్స్ తో తలకొండపల్లి మండల ప్రజలకు హైదరాబాద్ లాంటి ఆహార దమ్ బిర్యాని ని అందుబాటులోకి తీసుకొచ్చారంటూ సంతోషం వ్యక్తం చేశారు. తల్లి,దండ్రులు తమ పిల్లల అభిరుచులను గుర్తించి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల సురేష్, మీసాల మహేష్, పెరుమాండ్ల వాసు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కర్కాస్ తండా ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న..సుంకిరెడ్డి..!



**తలకొండపల్లి (ప్రతినిధి) పల్లె వెలుగు దినపత్రిక:** ఈ నెల 14 న మంగళవారం ఉదయం 10:30 గంటల కు తలకొండపల్లి మండలం ఖానాపూర్ పంచాయతీ పరిధిలో గల కర్కాస్ తండా ముత్యాలమ్మ దేవాలయాన్ని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించనున్నారని సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కావున తలకొండపల్లి మండల ప్రజలు, కర్కాస్ తండా వాసులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా , స్థానిక కార్యకర్తలు,అభిమానులు ,శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

## కట్టా సుధాకర్ రెడ్డి ని సన్మానించిన .. తల్లోజు ఆచారి



**ఆమనగల్లు, అక్టోబర్ 13, పల్లె వెలుగు దినపత్రిక:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి ఇటీవల శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దేవస్థాన పాలకమండలి ప్రత్యేక ఆహ్వానిత సభ్యులుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. సోమవారం రోజున మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆమనగల్ లోని తన నివాసంలో కట్ట సుధాకర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం.. సుధాకర్ రెడ్డి శ్రీశైల మల్లికార్జున స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆచారి కి అందజేశారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి రూ.251 కోట్ల ఖర్చు





## శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## వరంగల్ ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 13( పల్లె వెలుగు)** అశేష భక్తుల కొంగుబంగారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగామహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతోవిజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు,ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యాటన విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13,పల్లె వెలుగు** ఈనెల 16వ తేదీ న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పీఎం నరేంద్ర మోడీ పర్యటనను, సభను విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. సోమవారం స్థానిక తమ కార్యాలయం లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సభకు వెళ్లేందుకు మండల అధికారులతో అలాగే మండల టీడీపీ కన్వీనర్లు, టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు భార్గవ్ రామ్, టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, నియోజకవర్గం లోని మండల అధికారులు, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పర్యటనను వ్యతిరేకించండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బి.వెంకట స్వామి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో గోకారి భవన్ నందు ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 15వ తేదీన జరుగు నిరసన ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం 10 సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ రాష్ట్రానికి గాని మన జిల్లాకు గాని ఎటువంటి లాభం చేకూరాలేదని ప్రతి బడ్జెట్లోనూ మనకు మొండి చెయ్యి చూపించే తప్ప మనకు తగిన ప్రాధాన్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇవ్వలేదని ఆ రకంగా కుట్రలు పన్నారని వారు వివరించారు. తిరుపతిలో తిరుమల వెంకన్న సాక్షిగా బహిరంగ సభలో 5 కోట్ల ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక హోదా ఇస్తామని అది కూడా 15 సంవత్సరాల వరకు ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పిన మోడీ ,షాలు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి శఠగోపం పెట్టిన ఘనత వీరిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా విభజన హామీలు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ డిక్లరేషన్ ప్రకటిస్తామని చెప్పిన బిజెపి నాయకులు ఎందుకు అమలు చేయలేదని వారు ప్రశ్నించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏది అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మేస్తాం అంటున్నారు ఇదేనా మీరు మాకు చెప్పే దేశభక్తి అని వారు ప్రశ్నించారు. ఈ జిల్లాకు రాష్ట్రానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటి అని వారు ప్రశ్నించారు. అన్ని రకాలుగా కర్నూలు జిల్లా కి మొండి చేయి ఇచ్చారని ఎద్దేవా చేశారు అమరావతి రాజధాని అభివృద్ధి కోసం చెంబు నీళ్లు ,గుప్పెడు మట్టి ఇచ్చిన సంగతి గుర్తుందని వారు వివరించారు. 16 నెలలలో మీరు నాలుగు సార్లు మా రాష్ట్రానికి వచ్చారని రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం చేశారని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నోటిఫికేషన్ ఎక్కడ ఇచ్చారని రాష్ట్రానికి ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని అని అన్నారు. విద్యా వ్యవస్థను కాసాయికరణ, ప్రైవేటీకరణ చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చారని ఇది దేశ విద్యారంగానికి పెనుప్రమాదమని అన్నారు. కావున ఈనెల 16వ తేదీన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పర్యటనను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.భాస్కర్, జోహాలపురం రాజు, సురేష్ నాయక్, మహేంద్ర, రమణ, రవి, తిరుపాల్, ఓబులేష్ మొదలైన వారు పాల్గొన్నారు.



## ప్రభుత్వం సొంత బస్సులను ఏర్పాటు చేసుకోవాలి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .రాష్ట్ర ప్రభుత్వం స్వతహాగా బస్సులను కొనుగోలు చేసుకోవాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఈనాటికి ఎర్ర బస్సులు చూడని పరిస్థితి నెలకొని ఉందని , రోడ్ల దుస్థితి బాగోలేదని ఆయన తెలిపారు .బస్సుల సంఖ్యను పెంచడం ఎంతో అవసరమని ఉన్న ఆర్టీసీ బస్సులను ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ జిల్లాలో పర్యటించేటప్పుడు రాష్ట్రంలో ఉన్న పలు జిల్లాల నుండి బస్సులను వాడుకోవడం వల్ల సామాన్యుడు రోజువారిగా వెళ్లే బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులలో ఉచితంగా మహిళలకు ప్రయాణం చేయడం మంచిదే కానీ బస్సుల సంఖ్యను పెంచకపోవడం బాధాకర విషయం అన్నారు . ప్రభుత్వం త్వరలో 1500 కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని మీడియాలో కథనం వచ్చిందని అందులో 1050 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసిందని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు కంటే గ్యాస్ తో నడిపే బస్సులను వినియోగించడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు ప్రస్తుత ఆర్టీసీ బస్సులను వినియోగించడం సరికాదని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్వయంగా బస్సులను కొనుగోలు చేసి ప్రైవేట్ డ్రైవర్లతో ఆయా కార్యక్రమాలకు వినియోగించుకుంటే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే గ్రామీణ ప్రాంతంలో మెరుగైన రోడ్లను వేయించి క్రమం తప్పకుండా బస్సులు నడపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఉండాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి శాసనసభ్యుడు పార్టీలకు అతీతంగా ఒక బస్సును కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని ఆయన కోరారు అదే విధంగా ఆర్టీసీ బస్సులో శాసనసభ్యులు ఎంపీలు ప్రయాణం చేయాలని ఆయన కోరారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి

## ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు.. సోమవారం ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు..ప్రతి యొక్క టీమ్ చేస్తున పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..... ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు.. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు.. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ బాలికా దినోత్సవం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... ఆంధ్రప్రదేశ్ మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాలలో పంచలింగాల నందు " అంతర్జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి ప్రకాశ్ రాజు ఆద్వర్యంలో " ఆడపిల్లలను రక్షిద్దాం – ఆడపిల్లలను చదివిద్దాం ( బేటి పడావో – బేటి బచావో ) మరియు కిషోర భాలికల లో ఫోషకాహార ప్రాముఖ్యత అనే అంశాల పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా వారం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు . తదుపరి లింగ నిష్పత్తి నందు అసమతుల్యత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు , ప్రతి భాలిక ఒక లక్ష్యముతో ముందుకు వెళ్ళాలని , అంతేకాకుండా ఆడపిల్లలు చదువు కోవడం వల్ల వారు ఆర్థిక స్వావలంబన సాదించి వారికి ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుందన్నారు. కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతనిద్దాం, చదవనిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే, స్త్రీ పురుషుల మద్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయం లోనూ తక్కువకాదని తెలిపారు. అందుకే ఈనాడు అన్ని రంగాలలోను స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ భారతి సీత , భవ్య , ఆరోగ్య కార్యకర్త షీలా , ప్రవల్లిక , ఆశా కార్యకర్త సబేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 46 వినతులు



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్13 పల్లె వెలుగు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 46 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారితమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. లక్ష్మీపురం కూడలి పనులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎస్. కె. బాబు ఫోన్ ద్వారా కోరారు. యాదవ వీధిలో త్రాగునీటిలో మురుగు నీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, పింఛన్ ఇప్పించాలని, కోర్లగుంట రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, యాదవ వీధిలో రోడ్డు నిర్మించాలని, కూరపాటి లే అవుట్ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కోర్లగుంట మారుతీ నగర్ లో వర్షపు నీరు నిలిచి పోతున్నది పరిష్కరించాలని, ఏ ఆర్ హాస్పిటల్ రోడ్డులో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కుక్కల సమస్య పరిష్కరించాలని, ఎల. ఎస్. నగర్ నందు కాలువలు మరమ్మత్తు చేయాలని, నగరంలోని ఓపెన్ డ్రైన్స్ లో చెత్త వేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం. డాక్టర్ మందుల రామకృష్ణ



సిరివెళ్ల (పల్లె వెలుగు ఈనెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు %శ్రా.ఎ.చీ%. మాధవ్ గారి ఆదేశాల మేరకు బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు %శ్రా.ఎ.చీ%. మాధవపాల్గొనున్నారని అన్నారు. పీఎం నరేంద్ర మోదీ సభను బాధ్యతగా తీసుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

## సీజనల్ వ్యాధులపై పంజా. కాలుష్యంపై సమరం:

### సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప



శిరివెళ్ళ :- పల్లె వెలుగు వరుసగా కురుస్తున్న వర్షాలు ఒక పక్క గ్రామం చూట్టూ మాగాణి పంట పొలాలు మరో పక్క ఉండటం వల్ల దోమలు స్వైర విహారం చేయడానికి ప్రయత్నిస్తుండగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప కాలుష్య నివారణ చర్యలతో ముందుగానే పంజా విసురుతున్నారు.ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా ఏదో ఒక గ్రామాలలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్న నేపథ్యంలో కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పారిశుధ్య నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు.సీజనల్ వ్యాధులకు కారణమవుతున్న దోమలను నియంత్రించేందుకు కోటపాడు గ్రామంలో వాడవాడలా కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు.సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రిస్తే వ్యాధులు తగ్గిపోతాయనే అభిప్రాయంతో దోమల నివారణకు ఉక్కుపాదం మోపుతున్నారు.వ్యాధులు ప్రభలక ముందే ముందు జాగ్రత్త చర్యగా పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తూనే దోమల పై దండ యాత్ర చేస్తున్నారు.గ్రామంలోని డ్రైనేజీ కాలువలు మురికి నీటి ప్రవాహంలలో నీరు నిలువ ఉండకుండా దోమలు బ్యాక్టీరియా లార్వాలపై శానిటేషన్ కెమికల్ తో పాటు పాగింగ్ స్ప్రే ద్వార ఉక్కుపాదం మోపుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చర్యలు చేపట్టారు.గ్రామంలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామనిప్రజల ఆరోగ్య రక్షణకు అభివృద్ధికి అధిక ప్రాదాన్యత ఇస్తున్నానని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంతవరకు అభివృద్ధి సంక్షేమం ఆరోగ్యం అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. పంచాయతీ సెక్రెటరీ మనోహర్. గ్రామ నాయకులు వంకదార సుబ్బా సత్యనారాయణ గారు స్పష్టం చేశారు.

## సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపును సద్వినియోగం చేసుకోండి



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్13 పల్లె వెలుగు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు నగరపాలక సంస్థ, జిఎస్టి సిబ్బంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశలా మేరకు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించామని, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించామని తెలిపారు. స్కూటర్ ర్యాలీ ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి. పన్ను రేటును రెండు స్లాబ్లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ సూపర్ జి. ఎస్. టీ 2.0 తగ్గింపుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక, జి.ఎస్.టీ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పశువుల కొట్టం దగ్ధం

### గేదెలకు తీవ్ర గాయాలు



రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 13 పల్లె వెలుగు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి, పశువుల కొట్టం దగ్ధం కావడంతో పాటు పలు పశువులకు గాయాలైన సంఘటన రుద్రవరం మండలం పేరూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తప్పేట నాగ శేషు అనే రైతుకు సంబంధించిన పశువుల కొట్టంలో సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదాన్ని గమనించిన బాధితుడు నాగ శేషు వెంటనే స్పందించి పశువులను కొట్టం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో 1 ఆవు, 2 గేదెలు, 2 దూడలు, 4 లేగదూడలు, 3 మేకలు, మేక పిల్లలు ప్రమాదానికి గురయ్యాయి. వీటిలో 3 పెద్ద గేదెలు తీవ్రంగా గాయపడినట్లు బాధితులు మరియు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యాన్ని అందించారు. ఈ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతు తప్పేట నాగ శేషును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓర్వకల్లు మండలం, కాల్వబుగ్గ శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తలు మరియు చైర్మన్ ల ప్రమాణ స్వీకారం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... ఓర్వకల్లు మండలం, కాల్వబుగ్గ శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తలు మరియు చైర్మన్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే,అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నేత నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి . ఈ సందర్భంగా గౌరు దంపతులు మాట్లాడుతూ.. బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ నెల16 తేదీన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా..భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ , టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది...

# పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలి.





**అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిర్ణీత గడువులోపుగానే పరిష్కరించాలి.**

**అర్జీలు రీఓపెనుకు ఆస్కారం లేకుండా చూడాలి.**

**పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 224.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 13పల్లె వెలుగు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర రావు, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్యయనం చేసి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలని అన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు.

**ఈ రోజు పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని.** దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన తోట పోతురాజు నా పంట భూమికి రీ సర్వే చేయించి, ఆన్లైన్ చేయించాలని అర్జీ ఇచ్చారు, చింతలపూడి మండలం పొనుకుమాడు గ్రామానికి చెందిన చిట్టూరి రవీంద్రబాబు మా గ్రామంలో దేవుడి మాన్యం భూమిని కబ్జా చెయ్యాలని కొందరు నకిలీపత్రాలు సృష్టించి ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు, ముసునూరు మండలం గోపవరంకు చెందిన కె.వెంకటేశ్వరమ్మ నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలుతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఏ బ్యాంకులో ఏటువంటి ఋణాలు లేవు కాని జాతీయ బ్యాంకులో మూడు రకాలు ఋణాలు ఉన్నాయని బ్యాంకు నుండి కబురు చేశారు. విచారణ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన వీరంకి సురేష్ ఆర్ %ఌ% ఆర్ ప్యాకేజీలో నాపేరుకు బదులు వేరేవారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది, విచారణ చేసి నాకు పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆచరణలో అమలు కాని నూతన జీఎస్టీ పాలసీ

పాములపాడు అక్టోబర్ 13 (పల్లె వెలుగు –: పాములపాడు మండలంలో జీఎస్టీ తగ్గించామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదనే విమర్శలుదారాళంగా వినబడుతున్నాయి. ఓ పక్క ఉన్నతాధికారులు నెత్తినోరు బాదుకున్నాకిందిస్థాయి అధికారులకు మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. ఇక వినియోగదారుడికి మాత్రం జీఎస్టీ పోటు తప్పడం లేదు. పాములపాడు మండలంలో ఉన్న కిరణం, మందుల ,ఇతర షాపులాల్లో మాత్రంజీఎస్టీ అమలు కావడం లేదు. ఆడిందే ఆట పాడిందే పాటగా అన్నచందంగా ఉంది. అదేవిధంగా మెడికల్ షాపుల్లో ఇచ్చే బిల్లులే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. బ్రాందీషాపులు కూడా ఇదేకోవకు చెందుతాయి. జీఎస్టీ తగ్గింపు ఫలాలు అందరికీ అందాలన్న ఆలోచనతో ప్రభుత్వం చేపడితే కొంతమంది అధికారులు తమ జేబులు నింపుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైన ఉన్నతాధికారులు శ్రద్ధా తీసుకుని జీఎస్టీ విధానం అమలయ్యేలా చూస్తే ప్రజలకు మేలు జరుగుతుందని మండల ప్రాంతల వాసులు కోరుతున్నారు. ప్రతి మనిషికి వారివారి ఆర్థిక స్థితిగతులను బట్టి పేద, మధ్యతరగతి, ఎగువ మధ్య తరగతి వంటివి కేటాయించబడినప్పటికీ కూడా వారందరికీ ప్రాణాధారమైన గాలి, నీరు ఒక్కటే అన్నట్టుగా, వైద్యం, వైద్యఔషధాలు (మందులు) కూడా ఒక్కటే అనే విధానాన్ని గుర్తించిన ప్రభుత్వం వైద్య విధానాన్ని అత్యవసర సేవలుగా ప్రభుత్వం పరిగణించడమే జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిఎస్టి తగ్గింపు పై ప్రతి గ్రామాలలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఏ ఒక్క




షాపులను కూడా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ తగ్గింపు, వాటి ఫలాలు అన్ని తరగతుల వారికి అందాలి అనే మంచి కార్యక్రమానికి కొన్ని షాపులు యజమానులు తమ సొంత జేబులు నింపుకుంటున్నారే కానీ జీఎస్టీ తగ్గింపు పై నిత్యవసర సరుకులు ఇతర వస్తువులు పై ధరలు తగ్గించడం లేదు :

**జిల్లా అధికారులు నెత్తీ నోరు బాదుకున్నా వినకు :** సవరించిన జిఎస్టీ రేట్లను అమలు పరచండి మహాప్రభో అంటూ జిల్లా ఉన్నతాధికారులు నెత్తి నోరు బాదుకుంటూ రోజులో కనీసం నాలుగు గంటల సమయం ఈ కార్యక్రమాన్ని ప్రచారం చేయడానికి కేటాయించినప్పటికీ కూడా అది ఆచరణలో సాధ్యం కావడం లేదు. అందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా కొన్ని డిపార్ట్మెంటల్ స్టోర్స్, మందుల షాపులు, బ్రాందీ షాపులు వంటివి కూడా వీటి కోవలోకే. చెందుతాయి. ఒకటి నిత్యవసరం, ఒకటి అత్యవసరం, మరొకటి కొంతమందికి మాత్రమే అత్యవసరం. ఏది ఏమైనప్పటికీ వీటి వద్ద మాత్రం పాత జిఎస్టి పద్ధతే ఇప్పటికీ కొనసాగించడంలో కొంతమంది అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, తమ జేబులు నింపుకునే ప్రయత్నంలో ఎన్ని ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయో వాటన్నిటినీ ఉపయోగించుకునే విధంగా వ్యూహాలు పన్నుతున్నారు.

**యథేచ్ఛగా ఎంఆర్పీ ధరలకే విక్రయాలు :**

మండలంలో ఉండేషాపులలో ఇప్పటికీ యథేచ్ఛగా ఎమ్మార్పీ లకి మందుల అమ్మకాలు జరుపుతూ అందుకు సంబంధించిన బిల్లులను సైతం నిర్భయంగా వినియోగదారులకు అందజేస్తున్నారు. కానీ అదే షాపులో ఒక మూల గోడకు ఒక ప్రకటన అంటించి ఉంటుంది 22 సెప్టెంబర్ నుంచి తగ్గించిన జిఎస్టి ధరలు అందుబాటులో ఉన్నవి.... కానీ అది గోడకు అంటించిన కాగితం కాబట్టి కదలలేని స్థితిలో ఉండడంతో గత్యంతరం లేని స్థితిలో మందులు కొనుగోలుదారులకు ఉపయోగపడే స్థితిలో లేకపోవడం ఆశ్చర్యకరం. వినియోగదారుడు మనసులో ఇవన్నీ మనకి అవసరమా?

అనే ఆలోచన పుడుతున్నాయి. చిన్న షాపుల నుంచి పెద్ద షాపుల మొదలుకొని జీఎస్టీ తగ్గింపు మండలంలో ఎక్కడా లేదు ,వ్యాపారస్తుడి లాభాలకు మొదటి అడుగు. అంతేకాకుండా అతనికి అండగా నిలిచిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం వల్ల షాప్ యజమానులు జేబులు బరువులు పెంచుకుంటున్నారు. జిఎస్టి తగ్గింపు ప్రతి ఒక్క షాపు లో తగ్గింపు ధరలు చూపుతూ , నిత్యవసర వస్తువులు అమ్మకాలు చేయాలని మండలములోని ప్రజలు కోరుకుంటున్నారు.

# జోరు వానలో నీట మునిగిన పల్లపు ప్రాంతాలను పరిశీలిన జిలా కలెక్టర్..





**గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా భీమవరం పట్టణంలో పల్లపు ప్రాంతాల ముంపు..**

**యుద్ధ ప్రాతిపదిన మున్సిపల్ సిబ్బంది డ్రైయిన్ లలో చెత్తా, చెదారం, అడ్డంకులను తొలగించి నీటి తొలగింపుకు చర్యలు చేపట్టాలి...**

**భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13పల్లె వెలుగు సోమవారం ఉదయం జోరు వానలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సుమారు రెండు గంటల పాటు భీమవరం పట్టణంలోని రజకుల కాలనీ, హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ నగర్, మెంటేవారి తోట, పిపి రోడ్డు ప్రదేశాలలో భారీ వర్షాలకు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలలో కలియతిరిగి పరిశీలించి మున్సిపల్ అధికారులకు అత్యవసర ఆదేశాలను జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన నీరు చేరిన ప్రాంతాల్లోని డ్రైయిన్ లలో చెత్తా,చెదారం, అడ్డంకులను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా మెరక ప్రాంతాలను చదువు చేయాలని ఆదేశించారు. ప్రొక్లైన్లను ఏర్పాటు చేసి నిలిచి ఉన్న వర్షం నీటిని తొలగిపోయేందుకు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీరు తొలగినచోట చెత్త చెదారం, బురద మట్టిని వెంటనే తొలగించడంతోపాటు, బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ ఉద్యోగుల పైన ఉందని, సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటిని కూడా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పి పి రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బంకు, గోడౌన్ ల మధ్య ఎన్ హెచ్ రోడ్డుకు ఇరువైపులా నీరు నిలవడంతో కొత్తగా వేసిన రోడ్డు కూడా పాడవడంపై పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్లు వేస్తే సరిపోదని, నీళ్లు నిలిచిపోతే రోడ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. రోజు వందలాదిమంది ఇదే రోడ్లపై వెళ్తూ ఉంటారని, వర్షాల కారణంగా నీరు నిలవడంతో రోడ్డు దెబ్బతింటే ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని నిందించడం జరుగుతుందని, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు అలసత్వంగా ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథరావు, ఎంహెచ్ఓ సోమశేఖర్, డి ఈ లు, ఏఈలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ప్రముఖులు తదితరులు ఉన్నారు.



# దేశ సమగ్రతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## పాములపాడు లో శతాబ్ది ఉత్సవాలు-:



పాములపాడు అక్టోబర్ 13 (పల్లె వెలుగు దేశాన్ని సమైక్యంగా ఉంచడమే ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) లక్ష్యమని నంద్యాల జిల్లా సరికి ప్రముఖ్ వెంకట మోహన్ అన్నారు. మండల కేంద్రమైన పాములపాడు లో శ్రీ చౌడేశ్వరి ఆలయ ఆవరణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పొందిన భారతదేశాన్ని ఏవిధంగా కాపాడుకోవాలన్న లక్ష్యంతోనే 1925 విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ను స్థాపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు దక్కించుకుందన్నారు. వందేళ్లుగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, దేశాభివృద్ధిలో ఆర్ఎస్ఎస్ సేవలు మరువలేనివన్నారు. దేశంలో ఎక్కడ విపత్తు ఏర్పడినా మొదటగా ఉండేది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలే అన్నారు. శ్రీ వివేకానంద హై స్కూల్ వ్యవస్థాపకులు ఆర్ ఎస్ ఆర్ గోపాల్ మాట్లాడుతూ సమగ్రతను ప్రపంచానికి వివరిస్తూ విపత్తుల నుంచి ప్రజల్ని రక్షించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రచార కార్యకర్త మహేష్ చల్లా దామోదర్ రెడ్డి, సత్యమయ్య, పెద్ద సుబ్బారెడ్డి, టి ఎన్ ఆర్ నాగరాజు, సాయి కృష్ణ, పుల్లయ్య, బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, లింగాల గోపాల కృష్ణయ్య, బ్రహ్మయ్య ఆచారి, పెంచికపల్లె నాగలింగమయ్య, ఆవులయ్య, జూటూరు రమేష్ ఆచారి, నాగేంద్రుడు, నాగేష్, తుమ్మలూరు నారాయణ శెట్టి, తిక్క స్వామి పుల్లయ్య వేంపెంట రామకృష్ణుడు బానకచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న మార్క్‌ఫెడ్ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి : సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ డిమాండ్



మినీ మార్కెట్ యార్డులు ఏర్పాటు చెయ్యాలి. సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు జూపాడుబంగ్లా సెప్టెంబర్ 13 (నంది పత్రిక) మండల కేంద్రంలోని సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్దా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో గోపికృష్ణ ,ఏఓ కృష్ణారెడ్డి కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. కిసాన్ మహాసభ తాలూకా అధ్యక్షులు చెరుకుచెర్ల గాబ్రియల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు జూపాడుబంగ్లా మండలంలో గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం మొక్కజొన్న విస్తీర్ణం పెరిగింది అన్నారు . రైతులు అతివృష్టి అనావృష్టి తట్టుకొని మొక్కజొన్న పంట సాగు చేశారని వర్షాల వల్ల దిగుబడి శాతం తగ్గింది ప్రభుత్వము 2400 రూపాయలు మద్దతు ప్రకటించిందని అయితే ఇప్పటికే వ్యాపారస్తులు మధ్య దళారులు కుమ్మక్కై మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసిన వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు విత్తనాలు ధరలు పెరిగాయని పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని పెరిగే ధరలకు అనుగుణంగా క్వింటాల్ ధర 3500 ప్రకటించాలని కోరారు. రైతులకు మొక్కజొన్నలు ఆరబోసుకోవడానికి సబ్సిడీ క్రింద టర్పాల్ పట్టాలు మంజూరు చేయాలని మండల కేంద్రాల్లో మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేసి, వర్షాల వల్ల తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని రైతులకు కౌలు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ఇన్పుట్ సబ్సిడీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి సోమప్ప, శ్రీరాములు, మద్దిలేటి, జిల్లా మహిళా సంఘం నాయకురాలు %వా%.బిబీ,జూపాడుబంగ్లా మండల కార్యదర్శి టి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి.

**అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 పల్లె వెలుగు సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 95 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈరోజు పిజిఆర్ఎస్ కు అందిన ఫిర్యాదులలో ముఖ్యమైనవి కొన్ని ఈ విధంగా ఉన్నాయి. భీమవరం మండలం పెదగరుకు చెందిన పాలపర్తి జాన్ కెనడి అర్జీని సమర్పిస్తూ, తమ గ్రామంలో ఇళ్ల సరిహద్దులకు చేర్చి చేపలు, రొయ్యలు చెరువులు తవ్వుతున్నారని వారికి ఏ విధమైన అనుమతులు లేవన్నారు. దీనివల్ల మా ఇళ్లకు తీవ్ర నష్టం జరుగుతుందని,ప్రశ్నిస్తే భౌతిక దాడులు, కేసులు పెడుతున్నారని కావున చేపలు, రొయ్యలు చెరువులు సాగు చేయకుండా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన కోడె రాంపండు అర్జీని సమర్ధిస్తూ, తనకు 1.30 సెంట్ల భూమి ఉందని రీసర్వేలో 1.14 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, 16 సెంట్లు భూమి పక్క భూమిలో కలిసిందని తిరిగి సర్వే చేసి తగ్గిన 16 సెంట్లు భూమి ఇప్పించాలని కోరారు.పెనుగొండ గ్రామానికి చెందిన దేవ గుప్తాపు లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తన భర్త 2023లో చనిపోయారని తనకు ఎటువంటి ఆదాయము లేదని, జీవనం కష్టంగా ఉందని, దయచేసి వితంతుపించను మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం కోమట్ల పాలెం గ్రామానికి చెందిన పిట్టా సుబ్బారావు తన ఇంటి స్థలాన్ని పక్కన ఉన్నవారు ఆక్రమించుకున్నారని సర్వే చేసి హద్దులు గుర్తించి తన స్థలాన్ని తనకు ఇప్పించాలని అర్జీని సమర్పించారు.ఇరగవరం మండలం అర్జునుడు పాలెంనకు చెందిన తిరువోలు కుమారి తాను ఫైలేరియా వ్యాధి వలన నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నానని, జీవనాధారం లేదని దయచేసి పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన పుట్లూరి రాధా వినతి పత్రం సమర్పిస్తూ, తనకు 2001 సంవత్సరంలో ఇంటి పట్టా ఇచ్చారని, చుట్టుపక్కల వారు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని దయచేసి నా స్థలానికి హద్దులు చూపించి, తనకు అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా పీజీ ఆర్ఎస్ హాలు వెలుపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అర్జీదారుల సమస్యల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. అర్జీదారుల సమస్యల రిజిస్ట్రేషన్ సమయంలో డేటా నమోదులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం పి జి ఆర్ ఎస్ అర్జీదారులకు అందించే అల్పాహారాన్ని పరిశీలించారు. దూర ప్రాంతాల నుండి కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం వచ్చే అర్జీదారులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయడం పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రధాని పర్యటన కు 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత

**ప్రధాని పర్యటన ప్రాంతాలలో 200 సిసి కెమెరాలతో గట్టి నిఘా.**
**ప్రధానమంత్రి పర్యటన పరిసరాల ప్రాంతాలలో డ్రోన్ల ఎగురవేత పై నిషేధం.**
**రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్**
**భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం ... జిల్లా ఎస్పీ.**
**అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేసిన...**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .. ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడి దిశా నిర్దేశం చేశారు.ఈ సంధర్బంగా సోమవారం కర్నూలు , పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో పసుపుల రోడ్డు లో ఉన్న %ఖదీ=% కన్వేన్షన్ హాల్ లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశం, రూట్ డైవర్షన్స్ గురించి వివరిస్తూ జియో గ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై ర్యాంకు అధికారులు ఆయా సెక్టార్ ఇంచార్జ్ ఐపియస్ ల దగ్గర విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభ ప్రదేశం దగ్గర 7 గురు ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామన్నారు. ప్రధాన మంత్రి కి భద్రత పరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి బహిరంగ సభకు దగ్గరగా ఉన్నప్పుడు గాని, బహిరంగ సభ నుండి వచ్చే,వెళ్లే సమయంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు ఫోటోలు, విడియోలు తీయరాదన్నారు.డిజిపి కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సుమారు 7,500 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు.ఎయిర్ పోర్టు దగ్గర , బహిరంగ సభ, పబ్లిక్ గ్యాలరీలు , పార్కింగ్ ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి 7 వేల బస్సులలో ప్రజలు బహిరంగ సభకు వస్తారన్నారు.ఇందులో 3 వేల బస్సులు ఆర్ టి సి కి చెందినవి , 4 వేల ప్రవేట్



బస్సులలో ప్రజలు ప్రధానమంత్రి బహిరంగ వస్తారన్నారు. ముఖ్య గమనిక...ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలలో రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్ లో ప్రకటించామన్నారు.భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ కెమెరాలను ఎవరూ కూడవినియోగించరాదన్నారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ ఐపియస్ లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు , సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# పంచాయతీ గ్రేడింగ్ ల కుదింపు తో కార్యదర్శులకు మేలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అనంతపురం(పెనుకొండ) చీఫ్ బ్యూరో అక్టోబర్ 13పల్లె వెలుగు అనంతపురంఅయిదు గ్రేడ్ల నుంచి నాలుగు గ్రేడ్లగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ తెలిపారు. ఈ విధానం వల్ల కార్యదర్శులు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ లు అయిదు నుంచి నాలుగుకు కుదించడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ మేరకు పంచాయతీలను 4 గ్రేడ్లగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుదించారన్నారు. దీనివల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధిలో, సంక్షేమ జోడు గుర్రాల్లా పేరుపెట్టుస్తున్నారన్నారు.పం చాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ ల వల్ల కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని, సకాలంలో పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం మాఫియా రాజ్యమేలుతుంది.





ఎమ్మిగనూరు అక్టోబర్ 13,పల్లె వెలుగు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోనీ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బుట్టా శివ నీలకంఠ,ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ బుట్టా ప్రతుల్ మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడికక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి,ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది.చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం,ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి.జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే.., ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది.కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు,దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు,అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు,వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు,అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం,దేశం మొత్త చూసింది.కాకలు తీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయంద్రారెడ్డి,ఆయన బావమరిది గిరిధర్రెడ్డి,మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్ర నాయుడు,మరొక వ్యక్తి జనార్ధనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం,రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం,వాళ్లు అక్కడ అమ్మడం,టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు,జడ్పీటీసీలు,కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు, నియోజకవర్గపట్టణ,మండల,గ్రామ,కమిటీ సభ్యులు,అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు,నాయకులు, కార్యకర్తలలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత



అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 పల్లె వెలుగు సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రిసవిత సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.పెనుకొండ మండలం గుట్టురు గ్రామానికి జిల్లా రఫిక్ అహ్మద్ కు 2,71,864 వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి ఆంజనేయులుకు 41,240, పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన క్రిష్టప్పకు 1,76,919 రూపాయల చెక్కులను బాధితులకు మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్..!

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ సమక్షంలో గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



ఎమ్మిగనూరు అక్టోబర్ 13, పల్లె వెలుగు ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి,తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది టీడీపీలో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు.పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక"



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 పల్లె వెలుగు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది,కార్యాలయానికి 175 పిర్యాదులుఅందాయి.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే దిశానిర్దేశాలు జారీ చేశారు.

**ఎస్పీ మాట్లాడుతూ** ప్రతి పోలీసు అధికారులు,సిబ్బంది ప్రజల సమస్యలను గౌరవంగా వినాలి, జవాబుదారీతనంతో పరిష్కరించాలి. ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలి అనీ అన్నారు.అలాగే, జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఆ ఫిర్యాదులు కూడా 'మీకోసం %–% ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో భాగంగానే పరిగణించి, సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఫిర్యాదులపై అధికారులు స్పందించి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, స్పష్టం చేశారు.ఈ రోజు వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (శాంతి భద్రతలు) రవిమనోహరచారి, మహిళా పోలీస్ స్టేషన్ డీస్పీ శ్రీలత,సీఐలు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో దేవాలయాలు శోభాయమానంగా ఉండేలా సిద్ధం చేయాలి..

బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13పల్లె వెలుగు సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం దేవాదయ శాఖ, మున్సిపల్, మెడికల్, పంచాయతీ, మత్స్య శాఖ అధికారులతో కార్తీక మాసం ఏర్పాట్లపై సమీక్షిస్తూ, అక్టోబర్ 22 నుండి ప్రారంభం కానున్నదన్నారు. హిందువులు పరమ పవిత్రమైన మాసంగా భావించే కార్తీక మాసంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది లేని విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. రంగులు వేయడం, చిన్న చిన్న మరమ్మత్తులు చేయించడం, రంగురంగు దీపాలతో అలంకరించడం, క్యూ లైన్ లు ఏర్పాటు వంటివి చేయాలని సూచించారు. గునుపూడి సోమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రహదారి మరమత్తులను వెంటనే చేపట్టాలని భీమవరం మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే కార్తీక మాసంలో సముద్ర స్థానాలను ఆచరించడం కూడా జరుగుతుందని, పేరుపాలెం బీచ్ లో ఇందుకు తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. బారికేటింగ్ ఏర్పాటు, సీసీటీవీలు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, స్విమ్మర్స్, మెడికల్ క్యాంపులు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్ లో స్నానం ఆచరించే వారికి ప్రమాదాలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, హెచ్చరిక బోర్డులను కూడా పెట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి, డిపిఓ, డిఎంహెచ్వో, భీమవరం మున్సిపాలిటీ మేనేజర్, మత్స్య శాఖ ఏడి, పాల్గొన్నారు.

# ఏపీకి ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయని మోడీ పర్యటనను వ్యతిరేకిద్దాం

## ఈ నెల 15న గో బ్యాక్ మోడీ నిరసన: వామపక్షాలు




ఎమ్మిగనూరు అక్టోబర్ 13,(పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయని ప్రధానమంత్రి మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఈనెల 15న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గో బ్యాక్ మోడీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సిపిఐ, సిపిఎం,సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు పంపన్న గౌడ్, గోవిందు,రంగన్న,రాజు తెలిపారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో గో బ్యాక్ మోడీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూల్ వస్తున్నారని దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ 16 నెల కాలంలో నాలుగు సార్లు రాష్ట్ర పర్యటనకు వచ్చారని మోడీ పర్యటనలతో రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని వారు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వెనకబడిన, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు అమలు చేయని మోడీ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని కాబట్టి గో బ్యాక్ మోడీ అని నినాదంతో వ్యతిరేకిస్తామని వారు తెలిపారు. 2017లో మోడీ 28 శాతం జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలు లేవని స్పష్టం చేశారు.దేశ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు విధించే సుంకాలపై హెచ్ వన్ బి వీసా ఫీజుల ప్రకటించినప్పుడు మోడీ ట్రంప్ కు వ్యతిరేకంగా ఒక్క మాటైనా మాటల్లేకపోయారని వారు విమర్శించారు.అందుల హక్కు గా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం శత విధాల ప్రయత్నం చేస్తుందని విశాఖ ఉక్కు ను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మోడీకి వత్తాసు పలుకుడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. మోడీ పర్యటన వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పాలకుల వైఫల్యాల్లో ప్రజలందరూ గమనిస్తున్నారని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ,సిపిఎం నాయకులు మద్దిలేటి నాయుడు,రాజీవ్,అబ్దుల్లా,రాజుపాల్గొన్నారు.



# పూడ్చడానికి స్థలం లేకుండా ముళ్ళ కంచ పొదలతో మూసుకుపోయిన హిందూ స్మశాన వాటిక



సిరివెళ్ల (పల్లె వెలుగు సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్నహిందూ స్మశాన వాటిక ముళ్లకంచ పొదలతో ఆవరించిపోయింది స్మశాన వాటికలోకి వెళ్లడానికి పూడ్చడానికి స్థలం లేకచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముళ్లకంచ పొదలను అధికారులు కానీ గ్రామ పెద్దలు గాని స్పందించి ముళ్ళ కంచ పొదలను తొలగించాలని సిరివెళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# కర్నూల్ జిల్లాలో ప్రధాని మోడీ సభలను బ్రాహ్మణ బంధువులువిజయవంతం చేయండి....

## బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులుకె. పి. వి. సుబ్బారావు....



ఆళ్లగడ ప్రతినిధి,అక్టోబర్ 13 పల్లె వెలుగు కర్నూల్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ సభను ఉమ్మడి కర్నూల్ జిల్లా బ్రాహ్మణ బ్రాహ్మణులు విజయ వంతం చేయండి అని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు.ఆయన సోమవారం నాడు ఆళ్లగడ్డ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,ఈ నెల 16 న కర్నూల్ జిల్లాకు ప్రధాని మోడీ వస్తున్నందున ఏర్పాటు చేసిన సభలో ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని బ్రాహ్మణ బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు..

# ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి





## పిజిఆర్ఎస్ కు 188 దరఖాస్తులు
## జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్

నంద్యాల, పల్లె వెలుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 13: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్జీలు క్లియర్ చేయాలన్నారు.

ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు ఇలా వున్నాయి. నంద్యాల జిల్లా, డోన్ మండలం, డోన్ గ్రామానికి చెందిన రమీజా నాకు ముగ్గురు పిల్లలు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుచున్నారు. తల్లికి వందనం పథకం కింద నా అకౌంట్ కు డబ్బులు జమ కాలేదు దయచేసి నాకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, కందికాయపల్లి గ్రామానికి చెందిన పి .వెంకటసుబ్బయ్య తనకు ముగ్గురు కుమారులు ఉన్నారు ముగ్గురికి వివాహం అయింది. వీరిని రేషన్ కార్డు నుంచి డివైడ్ చేసి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయదరని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, అంబులదిన్నె గ్రామానికి చెందిన ఎల్ బాల పోలయ్య, హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు అయిందని ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరు కాలేదని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన కె .నారాయణరెడ్డి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని డి ఆర్ ఓ కు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 188 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాటుపడాలి

**-ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి**

**- మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, ఇనాయాతుల్లా**



కొత్తపల్లి – పల్లె వెలుగు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని మండల విద్యాధికారి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరచే విధంగా పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, ఇనాయతుల్లాలు సూచించారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నూతన ఉపాధ్యాయులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేదుకు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో కొత్తపల్లి మండలానికి 37 మంది నూతన ఉపాద్యాయులు వచ్చారన్నారు. అందులో 28 ఎసీటీ టీచర్లు, 9 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు వచ్చారన్నారు. 9 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల్లో 5 మంది వ్యాయామ ఉపాధ్యాయులుగా కూడా విధుల్లో చేరేందుకు వచ్చారన్నారు. వీరికి పాఠశాలల్లో పిల్లల పట్ల ఎలా నడుచుకోవాలన్న విధి విధానాలు వివరించామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పనిచేసే పిల్లలకు చదువు నేర్పించాలన్నారు. పిల్లల మనస్తత్వంను గుర్తెరిగి అనుకూలంగా విద్యాభోదన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు ఎక్కువ సంఖ్యలో దేరేవిధంగా ప్రత్యేక కృషిచేయాలని చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో కేటాయించిన పాఠశాలలో ఎఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకోనేందుకు అనుమతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రాధాకృష్ణ గవాయి పై దాడి చేసిన లాయర్ను వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలి:

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు బి ఆర్ గవాయి పై చెప్పుతో జరిగిన దాడినీ ఖండిస్తూ కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఎస్ సుభాష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షత వహించారు ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జీలు పులికుంట్ల గోపి మాదిగ,దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ, పాల్గొని వారు మాట్లాడుతూ ఈనెల అక్టోబర్ 7వ తేదీన భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో లాయర్ రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డారు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగారికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసిందని దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందనీ అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండిస్తున్నారని దళితుడైన బి.ఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారనీ వారన్నారు దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేపట్టాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఆనంద్ మాదిగ,మాదిగ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లాలో ఇన్చార్జి జిసి సుబ్బరాయుడు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మైఖేల్ విజయ్ కుమార్ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆనంద్ చైతన్య మాదిగ, బండారి హనుమంతు మాదిగ, కాశపోగు సూరి మాదిగ, రవి మాదిగ మనోజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, బండారి గిడ్డయ్యమాదిగ, బీమా మాదిగ, బండారి గిడ్డయ్య మాదిగ, నాగరాజు మాదిగ, మహాదేవ్ మాదిగ కప్పట్రాళ్ల లక్ష్మన్న మాదిగ,గుండమయ్య మాదిగ,ఎంఎస్పీ టౌన్ అధ్యక్షులు పాముల కుమార్ మాదిగ, రమేష్ మాదిగ,బాలన్న మాదిగ, స్టాలిన్ మాదిగ, విహెచ్పీఎస్ నాయకులుబోయ సోమన్న, సావిత్రమ్మ నాగ శేషమ్మ, జయమ్మ,గోపాల్ జిల్లాలో నుండి అన్ని నియోజకవర్గాలు మరియు మండల అధ్యక్షులు నాయకులు మరియు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుని సన్మానం



కొత్తపల్లి – పల్లె వెలుగు : విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుని సేవలు మరువలేనివని పాఠశాల చైర్మన్ వేల్పుల ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో ఎస్సీకాలనీలోని ఎంపీపీ స్పెషల్ పాఠశాల నందు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడిని కాలనీవాసులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ కాలనీలోని పాఠశాలకు ఉపాధ్యాయుడిగా కొన్ని సంవత్సరాలుగా నరేష్ అనే ఉపాధ్యాయుడు విద్యను బోధిస్తున్నాడన్నారు. పాఠశాలకు వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రత్యేక దృష్టితో పిల్లలకు చదువు నేర్పించేవాడన్నారు. నరేష్ ఉపాధ్యాయుడు వచ్చాక మా కాలనీ లోని పిల్లలు చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలకు పంపించడం జరిగిందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అన్నారు. తాను బదిలీపై వెళ్లడం బాధగా ఉందని మళ్లీ బదిలీలు జరుగుతే ఐదే పాఠశాలకు వస్తానన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయురాలికి శాలువలు పూలమాలలు వేసి సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో కాలనీవాసులు శీలం జయన్న .తిరుపాటి జగదీష్, మరియదాసు, సునీల్, మధు, దాసు, రాజమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కోటపాడు టిడిపి నేతలు



సిరివెళ్ల( పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు కోటపాడు గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని శకుంతలమ్మ తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రీసన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, శకుంతలమ్మ, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ సురేష్ , పంచాయతీ సెక్రెటరీ మనోహర్, వీఆర్వో, తలారి పుల్లయ్య, మహిళా పోలీస్ ఆదిలక్ష్మి, టిడిపి నాయకులు బుసిరెడ్డి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కోట్లను కలిసిన టిడిపి మండల కన్వీనర్



బేతంచెర్ల అక్టోబర్ 13 ( పల్లె వెలుగు ). తెలుగుదేశం పార్టీ బేతంచర్ల మండల కన్వీనర్గా నూతనంగా నియమితులైన ఉన్నం ఎల్ల నాగయ్య, బేతంచెర్ల మండల టిడిపి నాయకులతో కలిసి సోమవారం నాడు, డోన్ ఎంఎల్ ఎ క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజి ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ, తమ నియామకంపైఎఎలఎ కృతజ్ఞతలు తెలిపారు..

## స్టేట్ లెవెల్ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో 1 గోల్డ్,2 సిల్వర్,1 కాంస్యము సాధించిన కె. యం.సి అనస్థీషియా డా. చందనా రాజారామ్"..



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఇటీవల గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కర్నూల్ మెడికల్ కాలేజీ అనస్తీసియా విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చందన రాజారాం స్విమ్మింగ్ లో ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రీస్ట్ స్ట్రోక్ యందు ఒక గోల్డ్ మెడల్ రెండు సిల్వర్ మెడల్స్ ఒక కాస్యం సాధించడం పట్ల ఏడిఎంఈ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు. కేఎంసీ విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ రాష్ట్రస్థాయిలో వైద్య విద్యలో ప్రతిభ కనబరచడమే కాకుండా లోనే కాకుండా విభిన్న రంగాల్లో ప్రతిభ కనపరుస్తుండడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ చేతుల మీదుగా డాక్టర్ చందన రాజారామ్ మెడల్స్ స్వీకరించడం జరిగింది.

## సౌత్ జోన్ కాన్ఫరెన్స్ లో కె.యం.సి ఈ.ఎన్.టీ పి.జి విద్యార్థుల ప్రతిభ......



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... .. ఈ.ఎన్.టీ విభాగపు అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలజిస్ట్స్ ఆఫ్ ఇండియా, (%ూూ×%) ఆద్వర్యం లో ఇటీవల విజయవాడలో నిర్వహించిన సౌత్ జోన్ స్థాయి సదస్సు యందు కర్నూల్ మెడికల్ కాలేజీ యందు చదువుతున్న ఈ.ఎన్.టీ విభాగపు పీజీ తృతీయ సం. విద్యార్థిని డా. దివ్య నాగేశ్వరి క్విజ్ విభాగం లో గోల్డ్ మెడల్, టెంపొరల్ బోన్ డిషేక్షన్ యందు డా . షేఖ్ షాజియా జబీన్ సిల్వర్ మెడల్ సాధించడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే.చిట్టి నరసమ్మ సదరు విద్యార్తులను మరియు ఈ.ఎన్.టీ విభాగపు ఇన్చార్జి అధిపతి డా. హరికృష్ణ ను వారి విభాగపు వైద్యులను అభినందించారు. ప్రిన్సిపల్ ని కలిసిన వారిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లింగన్న ఎస్సార్ డా. ప్రేసి షరాన్, పి.జి లు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!
## జాయింట్ కలెక్టర్ అధితి సింగ్



వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో అక్టోబర్ 13:పల్లె వెలుగు :ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.. చక్రాయిపేట మండలం కుప్పం తాండకు చెందిన ఉపేంద్ర నాయక్ దాదాపు 300 మంది గిరిజనులు ఈ తాండలో నివసిస్తున్నామని మా గ్రామం నందు నెట్వర్క్ సరిగా పని చేయడం లేదని సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. కడప బాలాజీ నగర్ కు చెందిన నరసింహరావు ఎం ఓ సి కొరకు అర్జీ సమర్పించానని, త్వరితగతన ఎన్ఓసి ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. వేంపల్లి మండలం దూపాడు గ్రామానికి చెందిన పార్వతి తమ వ్యవసాయ భూమిని సర్వే చేయించి ఆన్లైన్ ఎక్కించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హృదయ శ్వాస పునరుద్ధరణ "సి.పి.ఆర్ తో ప్రాణాలను కాపాడవచ్చు"..

**"కె.యం.సి అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో సి.పి.ఆర్ అవేర్నెస్ వీక్"...**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... .. కర్నూలు మెడికల్ కాలేజీ యందు నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ అయిన "సి.పి.ఆర్ అవగాహన వారోత్సవాలు13 -17 " కార్యక్రమం అనస్థీషియా విభాగం విభాగాధిపతి డాక్టర్ విశాల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డీఎంఈ %ు% ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో హృదయ శ్వాస పునరుద్ధరణ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని సమాజంలో విస్తృతంగా దీనిపై అవగాహన అవసరమని ఆమె అన్నారు. అత్యవసర పరిస్థితి ఎవరికైనా రావచ్చని సిపిఆర్ పై అవగాహన ఉంటే సాధారణ పౌరులు కూడా సిపిఆర్ చేసి పౌరుల ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. ప్రాణాలను కాపాడే అతి ముఖ్యమైన సిపిఆర్ ప్రాముఖ్యతనే గుర్తిస్తున్నానని దాని నేర్చుకుంటానని తోటి వ్యక్తులకు అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సహాయపడతానని అందరికీ అవగాహన కలిగించడానికి సహాయపడతానని అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడే సమాజ నిర్మాణానికి సహకరిస్తారని బాధ్యత తీసుకుంటారని తెలిపే ప్రతిజ్ఞను అనస్థీషియా విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివ నాయక్ విద్యార్థులు ఉపాధ్యాయులచే చేయించడం జరిగింది. అసోసియేట్ డాక్టర్ మంజుష విద్యార్థులకు సిపిఆర్ గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనస్తీసియా విభాగపు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

మంగళవారం 14 -10-2025

# క్రీడా కోర్ట్‌ల పేరుతో గోల్మాల్

## విచారణ జరపాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**డోన్, అక్టోబర్ 13.** డోన్ జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో క్రీడా మైదానాల (కోర్ట్‌ల) నిర్మాణానికి మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విద్యార్థి సంఘాల ప్రతినిధులు డోన్ డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ ( డి ఆర్ %శీ%) గారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయ భాస్కర్, ఎంఎస్ఎఫ్ నాయకుడు శివన్న, ఏబీవీపీ మాజీ జిల్లా కన్వీనర్ రవిశేఖర్ మాట్లాడుతూ ు "ప్రతి క్రీడా కోర్ట్‌కి సుమారు రూ.1.30 లక్షలు మంజూరు అయ్యాయి. కానీ కబడ్డీ, కోకో, లాంగ్‌జంప్ కోర్ట్‌లను పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మరికొందరు వ్యక్తులు నాణ్యతలేని పనులు చేసి, పాత కోర్ట్‌లపై కేవలం మట్టిని వేసి కొత్త కోర్ట్‌లుగా చూపించారు. కేవలం రూ.30 నుండి 40 వేల ఖర్చుతోనే ఈ పనులు ముగించి మిగతా నిధులను గోల్మాల్ చేశారని" ఆరోపించారు. వారు కొనసాగిస్తూ, "ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రీడా సదుపాయాలపై భారీగా ఖర్చు చేస్తోంది. కానీ కొందరు బాధ్యులు ఈ నిధులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుతున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నాణ్యమైన క్రీడా కోర్ట్‌లను ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తాం" అని హెచ్చరించారు.

# బైక్ డివైడర్ను ఢీకొట్టి వ్యక్తిమృతి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 13, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండల పరిధిలోని చింతకొమ్మలదిన్నె సమీపంలో నేషనల్ హైవేపై సోమవారం ఆళ్లగడ్డ నుండి చాగలమర్రి వైపు బైకుపై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడు గాదెగూడూరు గ్రామానికి చెందిన జయచంద్రారెడ్డి గా గుర్తించారు. సీఐ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ రూరల్ఎస్సై వరప్రసాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.



# కొత్త ఉపాధ్యాయుల రాకతో విద్యారంగానికి నూతన ఉత్సాహం




**ప్యాపిలి, అక్టోబర్ 13 :** డీఎస్సీ 2025 ద్వారా ప్యాపిలి మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు నియమితులయ్యారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు మొత్తం 87 మందిలో 51 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారు. అదేవిధంగా మండలంలోని 12 ఉన్నత పాఠశాలల్లో హిందీ విభాగంలో 5 మంది, గణితం విభాగంలో ఒకరు, ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 6 మంది, సోషల్ విభాగంలో 5 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. వీరందరూ మండల విద్యాధికారి కార్యాలయంలో హాజరై తమ తమ పాఠశాలలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్ లు మాట్లాడుతూ "విద్యారంగ అభివృద్ధి మన అందరి బాధ్యత " అని ప్యాపిలి మండలాన్ని విద్యాపరంగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలి" అని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో సిఆర్పీలు రామాంజనేయులు, రాంబాబు, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురండి

## యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్



**ప్యాపిలి, అక్టోబర్ 13** మెగా డీఎస్సీ 2025 ద్వారా నియమితులైన 51 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ప్యాపిలి మండల విద్యావనరుల కేంద్రంలో యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఉపాధ్యాయులకు ఏపీజీఎల్ ఐ, పి ఎఫ్,పి ఆర్ ఏ ఎన్, సి ఎఫ్ ఏమ్ ఎస్ ఐడి, మెడికల్ రీయింబర్స్మెంట్, హెల్త్ కార్డ్, ఇన్‌కమ్ టాక్స్, ఈ%-%ఫైలింగ్ వంటి సేవలను ఉచితంగా అందించి, అనేక సమస్యలను పరిష్కరించిందని తెలిపారు.అనంతరం నూతనంగా ఉపాధ్యాయ కొలువులు స్వీకరించిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చే పేద పిల్లలకు న్యాయం చేయాలని, అంకితభావంతో, సమయపాలనతో పని చేస్తేనే మండలానికి మంచి పేరు వస్తుందని, విద్యా పరంగా ప్యాపిలి మండలం జిల్లాలో మొదటి స్థానంలో నిలవాలి" అని ఉపాధ్యాయులను ఆయన సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, నాయకులు మహబూబ్ బాషా, నరసింహయ్య, షేక్షావలి పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను ప్రజలు విరివిరిగా వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 13, పల్లె వెలుగు** జీఎస్టీ అవగాహన ప్రచారంలో భాగంగా స్వదేశీ వస్తువులను ప్రజలు విరివిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారులి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో మూడవ వారం చివరి రోజున ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాలు, ఎం ఎస్ ఎం ఈ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, ఎస్ హెచ్ జి మహిళల ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా తిలకించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాలు, చెక్కతో తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, పచ్చళ్ళు, పూతరేకులు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తుల తయారీదారులతో మాట్లాడుతూ తయారు చేసే విధానమును మరియు చేయటానికి ఎన్ని రోజులు పడుతుంది, ఎంత ఖర్చు అవుతుంది, ఎంతకు అమ్మితే గిట్టుబాటు అవుతుంది అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శివ పార్వతి, వరలక్ష్మి ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు తయారుచేసిన పచ్చళ్ళు, వివిధ రకాల పూతరేకులు పరిశీలించి రుచి చూశారు. బీట్ రూట్, క్యారెట్, పాలకూర, మునగాకు, మషాళ, పొన్నగంటి కూర తదితర పదార్థాలతో బెల్లం లేదా కలకండ వినియోగించి పూతరేకులను తయారుచేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పై పలు వస్తువులపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వస్తువుపై తగ్గిన జిఎస్టి రేట్ల గురించి వినియోగదారులకు తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సామాన్యులలో కొనుగోలు సామర్థ్యం పెంచాలని లక్ష్యంతో సామాన్య ప్రజలందరికీ ధరలు అందుబాటులో ఉంచేందుకు జీఎస్టీ 2.0ను అమలులోకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గృహ అవసరాలకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తూనే ఉంటారన్నారు. కొన్ని పథకాలు అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని కానీ ఈ జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. గత మూడు వారాలుగా పట్టణాలు, గ్రామాల్లో జిఎస్టి తగ్గింపు పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ప్రశ్నించేతత్వం



వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 వచ్చే లాభాన్ని చివరి వ్యక్తి వరకు తీసుకువెళ్లినట్లయితే మనం ఘన విజయం సాధించినట్లే అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి శైలజ, జిల్లా హ్యాండ్లూమ్స్ అధికారి ఏ.అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డి ఆర్ డి ఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మనోజ్ వుడ్ వర్క్, కె.ఇల్లిందలపర్రు చింతపర్రు సొసైటీ చేనేత వస్త్రాలు, మంచిలి శ్రీ పద్మ పూతరేకులు, కొమరవరం శ్రీ దుర్గా పచ్చళ్ళు తయారీదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం - ఎంపీడీవో మేరీ



**కొత్తపల్లి - పల్లె వెలుగు** ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీవో మేరీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న మండల పరిషత్ కార్యాలయము నందు వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ప్రధాని పర్యటనపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి శాఖ పరిధి అధికారులకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చి ప్రధాని పర్యటన విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ మాజీ మండల కన్వీనర్ నారపు రెడ్డి వెలుగు ఏపిఎం పుల్లయ్య మండల వ్యవసాయ అధికారి అమీరున్నీసా బేగం పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం వ్యతిరేక నిరసన ు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**బద్వేల్, అక్టోబర్ 13 పల్లె వెలుగు** బద్వేల్ పట్టణంలో నకిలీ ఎన్ బ్రాండ్ కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాలమైన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ నాయకత్వం వహించారు. మహిళా నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ మద్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీ సిద్ధవటం రోడ్డు ఎన్జీవో కాలనీ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై, ఎక్సైజ్ కార్యాలయం వరకు ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ వినతిపత్రం అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి పార్టీ మహిళా విభాగం, కార్యకర్తలు నిరసన తెలిపారు. "కల్తీ మద్యం అరికట్టాలి", "నారా వారి సారా అరికట్టాలి", "కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో పాలుపంచుకున్న కూటమి ప్రభుత్వ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ ు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు మద్యం బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలో కూడా రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టీడీపీ నాయకులే నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి సరఫరా చేసిన ఘటన, ఈ అక్రమాలకు సాక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, లిక్కర్ సిండికేట్లు, బెల్టు షాపులు, అక్రమ మద్యం తయారీదారుల ద్వారా పెద్ద ఎత్తున అక్రమ సంపాదన జరుగుతోందని, వీటిని టీడీపీ నాయకులే నడిపిస్తున్నారని ఆరోపించారు. వారు ఇంకా పేర్కొంటూ ు ప్రభుత్వ మద్యం షాపులను ఉద్దేశపూర్వకంగా తొలగించి, వాటి స్థానంలో టీడీపీ సిండికేట్లకు అనుమతులు ఇచ్చారని, ఇప్పుడు బెల్టు షాపులు, పర్మిట్ రూములు, అక్రమ మద్యం వ్యాపారాలు అన్నీ టీడీపీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. వారు తయారు చేసిన కల్తీ మద్యం సీసాలను తమ షాపుల ద్వారా విక్రయించి, దానివల్ల వచ్చిన డబ్బును పంచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి నకిలీ మద్యం అని వార్తలు రావడం భయానకమని అన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొంటూ ు లిక్కర్ వ్యవహారంలో కూటమి ప్రభుత్వ వ్యవస్థీకృత నేరాల కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం దోచుకుంటున్నారని అన్నారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ. 6,782.21 కోట్లు కాగా, 2025%-%26లో అదే కాలంలో రూ. 6,992.77 కోట్లకే పరిమితమైందని, కేవలం 3.10 శాతం వృద్ధి మాత్రమే నమోదు కావడం దీనికి నిదర్శనమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఘటనలు ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, ఇప్పుడు రాయలసీమలో కూడా పెరుగుతున్నాయని, అయితే విచారణలు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమాల వెనుక ఉన్న వారు టీడీపీ బినామీలేనని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని గోవిందరెడ్డి, సుధమ్మ స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వారు కొన్ని ముఖ్యమైన డిమాండ్లు ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైన్‌షాపులు, బార్‌లు, బెల్టు షాపులు, పర్మిట్ రూముల్లో ఎక్సైజ్ శాఖ విస్తృత తనిఖీలు చేపట్టాలని, ఇందులో ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలనీ, నకిలీ మద్యం వల్ల మరణించిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించాలనీ కోరారు. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలను గుర్తించి, అనర్హులను తొలగించాలని, మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలనీ సూచించారు. అలాగే మద్యం విక్రయ వేళలను తగ్గించి, బడి, గుడి, ప్రజా ప్రదేశాల సమీపంలో ఉన్న బార్‌లు, వైన్ షాపులు, లిక్కర్ దుకాణాలను రద్దు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. చివరగా ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గం అనుబంధ విభాగాల మహిళా నాయకులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఏడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటిసిలు, మాజీ జెడ్పీటిసిలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 3 దశబ్దాలు గా పూజలు అందుకోని శివాలయం ఒక పిలుపుతో పునర్ వైభవం



**పోరుమామిళ్ల అక్టోబర్ 13 (పల్లె వెలుగు :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణం బలిజ కోట వీధిలో దాదాపు 8వ శతాబ్దపు ప్రసిద్ధిగాంచిన పడమర ముఖం కలిగిన శివాలయం 30 సంవత్సరాలుగా నిరాధారంగా పూజలు అందుకోకుండా దీనా వ్యవస్థలో ఉంది. శివాలయ ప్రాంగణం చుట్టూ చెట్లతో జంతువులు మూత్రంతో శిథిలావస్థకు చేరుతుంది . గత 5 రోజుల క్రితం గుడి యొక్క పరిస్థితి చూసి తటుకోలేక పోరుమామిళ్ల లవర్ సోషల్ మీడియా పేజీలో వీడియోనీ అప్‌లోడ్ చేయడం జరిగింది .ఆ వీడియో యు ఆర్ ఎ ఫోటో లైఫ్ యుగంధర్ వరకు చేరడంతో సమాచారాన్నిసేకరించి ఒక వీడియో ద్వారా పిలుపునివ్వడం జరిగింది దానికి స్పందించిన ప్రజలు పోరుమామిళ్ల గ్రామస్థులు చుట్టుపక్కల ప్రాంతాల వారు . చిన్నపిల్లల నుంచి స్త్రీ పురుషుల . మరియు పోరుమామిళ్ల ప్రజల సహకారంతో పురాతన ఆలయానికి పునర్ వైభవం తీసుకురావడం జరిగింది. మన పోరుమామిళ్ల యువత బృందం . పోరుమామిళ్ల సర్పంచ్ గారు మరియు విశ్వహిందూ పరిషత్తు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ బృందం అందరూ కలుసుకొని ఈ గుడిని పునర్ వైభవం తెచ్చినందుకు పేరుపేరునా గ్రామ ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.



# 23 న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**బనగానపల్లె అక్టోబర్ 13పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బనగానపల్లె లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణము నందు అక్టోబర్ 23న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి సిబ్బంది సోమవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాకు 10ప్రైవేటు కంపెనీలు ,హ్యాపీ మైండ్స్ ఇన్ఫర పీవీటి ఎల్టిడి, టైటన్ పీవీటి లిమిటెడ్,యు ఐ ఎన్ డివో ఏం ఐ ఏం,టాటా ఎలక్ట్రానిక్ మణ్యుఫ్కచ్చరింగ్ పీవీటీ లిమిటెడ్, హెటరో ల్యాబ్,ఎస్బి ఐ లైఫ్,యంగ్ ఇండియా,పుస్కాల ఆగ్రో టెక్ ల్టిడ్, డైకిన్ ఇండియా పీవీటీ ల్టిడ్,మరియు జీర్ ఇంస్ట్రాచెం పీవీటీ ల్టిడ్ చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్,బి/డి/ఎం.ఫార్మసీ మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగము చేసుకో గలరని తెలియ జేశారు.




వీటికి సంబంధించిన ఇతర వివరముల కొరకు ,8688651650,9705998056 నెంబర్లకు లేదా నైపుణ్యం.ఏపీ.జి వో వి.ఇన్ సంప్రదించాలని తెలిపారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యంతో 400 మరణాలు





## నకిలీ మద్యం పై వైసీపీ నిరసన

**బనగానపల్లె అక్టోబర్ 13 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా తీసుకువచ్చిన నకిలీ మద్యం వల్ల ఇప్పటివరకు రాష్ట్రంలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని ఈ మరణాలకు నకిలీ మద్యమే ప్రధాన కారణమని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.. బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి సూచన మేరకు కూటమి ప్రభుత్వ హయాంలో వచ్చిన నకిలీ మద్యానికి నిరసనగా సోమవారము వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర హర్షవర్ధన్ రెడ్డి ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నిరసనను తెలిపారు. ఈ నిరసన ప్రధాన రహదారి నుండి బనగానపల్లె ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగింది కార్యాలయం ముందు మద్యాన్ని కింద పోసి తగలబెట్టారు. అనంతరము ఎక్సైజ్ సీఐ సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి బనగానపల్లి మండల జడ్పిటిసి సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, బనగానపల్లె మండలం వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,భాను ముక్కల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ఈశ్వర్ నాయక్,కైప ప్రతాప్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి రెడ్డి, అన్నవరం పార్థసారధి రెడ్డి, మోహన్ బాబు, వార్డ్ మెంబర్ సూరి, సోషల్ మీడియా సూరి, చౌడయ్య, శంకర్ నాయక్, గోనవరం నాగరాజు, బుర్ర శంకర్, ఉప్పలపాడు ఎర్రన్న, పెద్దన్న, నాగన్న,నాగరాజు, బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్ పార్టీ నాయకులు అబ్బాస్, మెకానిక్అబెద్, అలిసేన్ ,హైదర్, దేవుడు, రియల్ ఎస్టేట్ వలి, గౌండ వలి, మద్దయ్య,తిరుపాల్, దస్తగిరి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యాదచ్చేగా నకిలీ మద్యం ఎరులై పారుతుందని ఇందుకు నిదర్శనమే చిత్తూరు జిల్లా మొలకలచెరువు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో బయటపడ్డ వేలాది బాటిల్లు, లేబుళ్ల అన్నారు రాష్ట్రంలో నకిలీ మద్యంతో 400 పైగా మద్యం సేవించి మరణాలు సంబవించాయని పేదలు కూలి పనులు చేసుకునే పెదలే ఈ లిక్కర్ త్రాగి మృత్యువాత పడ్డారని,నాడు %జే% బ్రాండ్ అన్న కూటమి ప్రభుత్వం ఇప్పుడున్న నకిలీ మద్యం ఏ బ్రాండో చెప్పాలి అన్నారు రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లకు అనుమతి ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆఫ్రికా లో సైతం మద్యం డిస్టలరీ లు ఉన్నట్లు అఫిడవిట్ లో చూపించిన నకిలీ మద్యం నాయకుడు టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి,అతని అనుచరులే నని అన్నారు.నకిలీ మద్యం పై సీబీఐ విచారణ చేపట్టాలని నకిలీ మద్యం వల్ల చనిపోయిన బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఈ నకిలీ మధ్యాన్ని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే వైయస్సార్ పార్టీ తరపున పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.

## ప్రజా పిర్యాదులను వెంటనే పరిష్కరిచండి.
### కమిషనర్ ఎన్. మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13నంది పత్రిక** ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంపై సోమవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ ఏ విభాగంలో పరిష్కారం కానివి ఎన్ని ఉన్నాయి, అవి ఎందుకు పరిష్కారం కాలేదు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతోనే మన వద్దకు వస్తారని తెలిపారు. అధికారులు కూడా ఆయా విభాగాల సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి ఎందుకు పరిష్కారం కావడం లేదు అనే విషయాలను తెలుసుకొని నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానటువంటి వాటిని ఏమైనా ఉంటే వారికి ఎందుకు పరిష్కారం కావడం లేదనే విషయాలను కూడా తెలియజేయాలన్నారు. ఏది ఏమైనా ఆయా విభాగాల అధికారులు మీ వద్దకు వచ్చినటువంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజల వద్ద నుంచి మన్ననలను పొందాలని సూచించారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని మరోసారి అటువంటి ఫిర్యాదులు అందితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, డి.సి.పి. ఖాన్, ఏసీపీ లు, డి.ఈ. లు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 13(పల్లె వెలుగు** శ్రీశైల దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ధర్మకర్తలమండలిని నియామకం చేసింది. ఈ మేరకు రాష్ట్రపభుత్వం జీ.ఓ. ఆర్‌టినెం. 1237, తేది: 10.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.తదనుగుణంగా దేవదాయశాఖ కమిషనర్ వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూతన ధర్మకర్తల మండలి చేత ఈ రోజు (13.10.2025) ఉదయం అసిస్టెంట్ కమిషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్, ఆదోని నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా. వి. పార్థసారధి విచ్చేశారు. చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమములో నియామకం కాబడిన అధ్యక్షులను మరియు సభ్యులను దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం అధ్యక్షులుగా నియామకం కాబడిన శ్రీ పి. రమేష్‌నాయుడు ముందుగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత సభ్యులు వరుసగా, శ్రీ ఏ.వి. రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీ జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీ ఎస్. పిచ్చయ్య, శ్రీ జె. రేఖాగౌడ్, శ్రీ ఎ. అనిల్‌కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకటసుబ్బారావు, శ్రీ సి.హెచ్. కాశీనాథ్, శ్రీ యం. మురళీధర్, శ్రీమతి యు. సుబ్బలక్ష్మీ, శ్రీమతి పి.యు. శివమ్మ, శ్రీమతి జి.శ్రీదేవివారి చేత అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ధర్మకర్తలమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన పలువురు సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం సభ్యులందరికీ వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపిక అందజేయబడ్డాయి. ఈ సత్కార కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు. కార్యక్రమములో పలువరు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.63.84 లక్షలు



**మహానంది,అక్టోబర్ 13 పల్లె వెలుగు-** మహానంది దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు రూ.63, 84,938 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ సోమవారం ఆలయం లోని అభిషేక మండపంలో స్వామి అమ్మవార్ల హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీ కానుకల ద్వారా రూ. 62,81,323, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 78,050, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.25,565, వీటితోపాటు అమెరికా డాలర్స్ 2 నాన్స్,86 రోజులకు గాను మొత్తం రూ. 63,84,938 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో నంద్యాల జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,ఆలయ ఏఈఓ మధు,పర్యవేక్షకులు,ఆలయ ఇన్స్పెక్టర్లు,,ఆలయ అర్చకులు,సిబ్బంది, పలు సేవా సమితి సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ రాష్ట్ర నాయకులు అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు



**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 13పల్లె వెలుగు** మాజీ టిడిపి ఇన్చార్జి రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు సోమవారం కడపలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణ నిరాశ్రయుల గృహమైన ప్రేమాలయం నందు ఆమిర్ బాబు పేదలకు పండ్లు, స్వీట్స్ ను, అలాగే పేదలకు అన్నదానం కార్యక్రమం చేశారు. అనంతరం అమీర్ బాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుదేశం పార్టీ నినాదాలు ఆయన తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు ఆయన అభిమానులు కొండ సుబ్బయ్య, ఆమూరుబాల దాసు, నాసర్ అలీ లు మాట్లాడుతూ అమీర్ బాబు గత 40 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు చేసి అంచలంచలుగా ఎదిగారని కడప నగరంలో తెలుగుదేశం పార్టీ జెండా కట్టేలేని స్థితిలో ఉంటే అమీర్ బాబు హేమ హేమలను కూడా ఎదిరించి తెలుగుదేశం పార్టీ కోసం నిలబడిన వ్యక్తి అని తనను అడిగితే ఎలాంటి సహాయం అయినా ఆయన చేస్తారని పేదలకు ఇప్పటికి కూడా ఉచిత కల్యాణ మండపాన్ని వివాహాలకు అందిస్తున్నాడని, కరోనా సమయంలో తన బంధువుల సహాయంతో ఎంతోమందికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశాడని మచ్చలేని నాయకుడు మంచి మనసున్న గొప్ప మనిషి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, అరీ పుల్ల ఖాన్, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డులు



**ప్యాపిలి, అక్టోబర్ 13.** హైదరాబాద్ లోని దాశరథి ఆడిటోరియం లో ఆదివారం జరిగిన జాన్సన్ పబ్లికేషన్స్ వారి టాలెంటోత్సవ్ లో ప్రియదర్శిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు మెమెంటో, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రియదర్శిని పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్సర్, మైథిలి, రామ్ చరణ్ లు అకాడమిక్,ఆర్ట్స్ తదితర విభాగాల్లో ప్రతిభ చాటుకున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులమీదుగా తమ పాఠశాల విద్యార్థులు అవార్డులు అందుకోవడం సంతోషం గా ఉందని ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, కరస్పాండెంట్ రసూల్ బేగం తెలిపారు.

## సురక్షిత దీపావళి అందరి బాధ్యత

### లైసెన్సులేని టపాకాయ దుకాణదారులపై కఠిన చర్యలు
### ఆళ్ళగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి



**ఆళ్ళగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 13, పల్లె వెలుగు** సురక్షిత దీపావళి అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు దీపావళి పండుగను కుటుంబంతో సంతోషంగా నిర్వహించు కోవాలని, అలాగే లైసెన్సులేని టపాసుల దుకాణదారులపై కటిన చర్యలు తప్పవని ఆళ్ళగడ్డ రూరల్ సి ఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్ళగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి దొర్నిపాడు,చాగలమర్రి ఉయ్యాలవాడ, మండలాలలో దీపావళి బాణాసంచా విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.దీపావళి పండుగకు బాణసంచా వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ప్రభుత్వ లైసెన్సు పొందిన వ్యాపారులే టపాకాయలను విక్రయాలు చేయాలన్నారు. వ్యాపారస్తులు టపాకాయల విక్రయం కోసం తాసిల్దార్ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. టపాకాయలను కొనుగోలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు పొందిన షాపుల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా స్టాళ్లువేసినా, బాణసంచా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు తమ షాపు పరిసరాల్లో అగ్ని ప్రమాదం జరగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందరూ దీపావళి పండుగను సంతోషంగా నిర్వహించు కోవాలని ఆయన తెలిపారు.

## డాక్టర్ చిత్తలూరి మణిదీప్ కు ఉత్తమ పరిశోధన పత్ర స్వర్ణ పతకం

**-20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ మణిదీప్**

**-యువ వైద్యుల విభాగంలో ఉత్తమ పరిశోధన పత్రం**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హెూటల్ లో గత మూడు రోజులుగా జరిగిన సంయుక్త 20 వ దక్షిణ భారతదేశ,43 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మణిదీప్ “స్పినాయిడ్ సైనస్ శస్త్ర చికిత్స” లపై యువ వైద్యుల విభాగంలో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రంగా యువ విభాగంలో బంగారు పతకానికి ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి,ముక్కు, గొంతు వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ అప్పారావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రెహమాన్, డాక్టర్ కృష్ణ కిషోర్, డాక్టర్ కుమార్ చౌదరి లు ఈ పురస్కారాన్ని డాక్టర్ మణిదీప్ కు సదస్సు ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ మణిదీప్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ లు అభినందించారు.

### ఈపీఎఫ్ఓ శుభవార్త... ఇక 100 శాతం పీఎఫ్‌ను తీసుకోవచ్చు!

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ విషయంలో నిబంధనలను సరళతరం చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా పీఎఫ్ నిధిలో ఉపసంహరించుకోగల బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు తీసుకోవచ్చు.

## వేల ఎకరాలు ఆక్రమించిన భూ కబ్జాదారులు రాజకీయ నాయకులపై పోరాటానికి సిద్ధమైన పేదలు

### వారం రోజుల్లో భూమి అప్పగించకపోతే తహసిల్దార్ కార్యాలయం ముట్టడి- వ్యవసాయ కార్మిక సంఘం హెచ్చరిక!



**కాశినాయన, అక్టోబర్ 13 (పల్లె వెలుగు:** మండల పరిధిలోని నాయనపల్లె సర్వే నంబర్లు 217 మరియు 129లో రాజకీయ నాయకులు, భూకబ్జాదారులు ఆక్రమించిన వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మండలంలో వేలాది ఎకరాలు రాజకీయ నాయకులు రాత్రికి రాత్రే చదును చేసి, దొంగ కరెంటు లైన్లు లాగించి, దొంగ ట్రాన్స్ఫర్లు బిగించి ఆక్రమించుకున్నారు. పేదల కడుపు కోసిన ఈ భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని పేదలకప్పగించాలి” అన్నారు.వారం రోజుల్లో రెవెన్యూ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఈనెల 20వ తేదీ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అక్కేమ్ గుండ్ల, ఆమగంపల్లె, ఇటుకలపాడు, వరికుంట్ల, సావిశెట్టిపల్లె, నాయనపల్లె, కోడిగుడ్లపాడు, బాలాయపల్లె గ్రామాల పేదలు గత పది సంవత్సరాలుగా ఈ భూములపై సాగు చేస్తున్నప్పటికీ, వారికి పట్టాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య, వరికుంట్ల బాబు, వీరయ్య, సుదర్శన్ బాబు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో రవణమ్మ, స్మైలీ వెంకట సుబ్బమ్మ, ఊర సుబ్బమ్మ, సుధా, మేరమ్మ, బాబు, కిరణ్, ప్రశాంత్, వరకుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించండి





## రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్

కర్నూలు,బ్యూరో పల్లె వెలుగు..బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ %ద% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.. సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు నారాయణ , ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ , రాష్ట్ర రెవెన్యూ %ద% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి , రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు.. ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రులు సూచించారు.. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు....సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , ఆదోని ఎంఎల్ఏ డా.పార్థసారథి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు..

# హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ ల పేరుతో గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన

కడప బ్యూరో అక్టోబర్ 13 పల్లె వెలుగు కడప నగరం, మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాలల యాజమాన్యం అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలు తీసుకొని మరో ఏడు పాఠశాలలో అనధికారికంగా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లల్లో పాఠశాలలు బ్రాంచ్ లు నెలకొల్పి నిర్వహిస్తున్నారని ఈ వ్యవహారం పై పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ దృష్టికి తీసుకువెళ్లిన యాజమాన్యానికి అమ్ముడుపోయారని వారి వైఖరిని నిరసనగా సోమవారం విద్యార్థి యువజన ప్రజా సంఘం నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప నగరం మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలో నెలకొల్పి మరో 7 పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తూ మాది పులివెందుల అని వైసీపీ పార్టీ మరియు అధికార పార్టీ నాయకులు అందరూ నాకు తెలుసా అని చెప్పుకున్నారన్నారు.ఇటీవల ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో కూడా వైకాపా చెందిన నాయకులు మాధవరంలోని తమ పాఠశాలల నుండే డబ్బులు ఇతర వ్యవహారాలన్నీ నడిపించారని అదే విధంగా అధికార పార్టీ నాయకుల్లో కూడా మా బంధు ఘనం ఉందని ప్రతి నెల డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్, పాఠశాల విద్యాశాఖ సూపరింటెంట్ బాలునాయక్ తో పాటు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కు ,ఈ విద్యా సంవత్సరం ప్రతి రోజు 10 వేల రూపాయలు గుర్తింపు లేకుండా కొనసాగుస్తుందుకు డైరెక్ట్ గా వారికి ఇస్తున్నట్లు ఆరోపించారు .ఇలా విద్యార్థుల తల్లిదండ్రులను పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను మోసం చేస్తూ మరో 7 పాఠశాలలో అనుమతి లేకపోయినా గాని కడపలో మాధవరంలో నిర్వహిస్తుండం సిగ్గుచేటు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు లేకపోయినా సీబీఎస్ఈ అనుమతి లేకపోయినా కూడా కొనసాగిస్తున్నారు అన్నారు. ఈ వ్యవహారం పై స్వయాన ఆర్జెడికి ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కాని చర్యలు గాని తీసుకోకుండా ప్రతి నెల మామూళ్లకే తల ఒగ్గుతున్నారన్నారు.అదేవిధంగా హ్యాపీ కిడ్స్ పాఠశాలలో చదివే పలువురు విద్యార్థులు ఎయిడెడ్ పాఠశాలలో కూడా అడ్మిషన్లు పెట్టారన్నారు.కావున ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించి గుర్తింపు లేకుండా కొనసాగుతున్న హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ లు



రద్దు, చేయకపోతే ఆందోళనలో తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి ఏడి విజయ్ కుమార్ కు, వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఏఐఎస్ బి జాతీయ కార్యదర్శి జాల జయవర్ధన్,ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్, ఆర్ఎం పిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ .యస్ .రాజా, ఎఐఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి బి. జగన్ నాయక్, పీఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు ,రెవల్యూషనరీ యువజన సంఘం మహేశ్వర తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలి.

### జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున డిమాండ్.



కడప బ్యూరో అక్టోబర్ 13, పల్లె వెలుగు బీసీ ఫ్రంట్ అధ్యక్షుడు గూడూరు రామచంద్ర అధ్యక్షతన పులివెందుల నియోజకవర్గ మండల బీసీల సమావేశం జరిగింది ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అవ్వారు మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా 50% వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కేవలం బీసీలను ఓటు బ్యాంకు గా తప్ప రాజకీయ పదవులకు దూరంగా ఉంచుతున్నారన్నారు బీసీలకు కేవలము పథకాలు మాత్రమే ఇచ్చి పదవులు మాత్రం అగ్రవర్ణాలు తీసుకుంటున్నారని బీసీలు ఐక్యంగా అగ్రవర్ణాలలో ఆధిపత్య పోరు నడుస్తుందని బీసీలపై కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బీసీ కుల గణన చేసి బీసీల వాటాను బీసీలకు కేటాయించాలని కోరారు బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీసీలను నిలబెడతామన్నారు ప్రభుత్వం కచ్చితంగా 50% వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో బీసీల చైతన్య కార్యక్రమాలను చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లామని తెలిపారు అందులో భాగంగా బీసీ చైతన్య యాత్రను జిల్లా వ్యాప్తంగా రూపొందించనున్నట్లు రామచంద్ర తెలిపారు. ఈ సమావేశానికి పులివెందుల నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తాంజనేయులు జి రామకృష్ణ గురు బీసీ గంగలు, ప్రతాపరెడ్డి బిసి ఎస్సి ఎస్టి నాయకులు పాల్గొన్నారు

## ధర్మారం తండాలో ఘనంగా పోషణ మాసోత్సవం నిర్వహణ.



కేసముద్రం, అక్టోబర్ 13(పల్లె వెలుగు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహిస్తున్న పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం కల్వల సెక్టార్ లోని ధర్మారం తండా, ధర్మారం తండాలోని వెంకన్న తండా అంగన్ వాడీ కేంద్రాలు సంయుక్తంగా సోమవారం ధర్మారం తండా గ్రామ పంచాయితీలో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, గుడ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలతో ప్రదర్శన ఏర్పాటు చేసి పౌష్టికాహారంపై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు, చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. గర్భిణీగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తుందని తెలిపారు. తల్లులు, గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కున్సోత్ లలిత, బానోత్ పద్మ, అన్నారం అంగన్ వాడీ టీచర్ వేముల భారతి, ఆయా బానోత్ అరుణ తో పాటు పలువురు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం.

### నంద్యాల జిల్లా పర్యటనకు పీఎం నరేంద్రమోడీని మరోమారు ఆహ్వానించిన సీఎం చంద్రబాబు





న్యూ ఢిల్లీలో సోమవారం సాయంత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ నెల 16 వ తేది గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నంద్యాల జిల్లా పర్యటన ఖరారు అయింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీని కలుసుకునే ముందు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ ఎంపీలు డాక్టర్ బైరెడ్డి శబరి, లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత ప్రధాన మంత్రితో సమావేశమై మరో మారు నంద్యాల జిల్లా పర్యటనకు, శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆహ్వానించి, ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు వివరించారని టీడీపీ వర్గాలు తెలిపాయి. రాయలసీమ సమస్యలు, నంద్యాల జిల్లా ప్రధాన సమస్యలు, శ్రీశైల దేవస్థానం భవిష్యత్ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి ద్వారా చేకూరే నిధులు, హామీలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించి, ప్రధానమంత్రికి విన్నపాలు అందజేశారు.





## మార్కెట్ లో తడిసిన మొక్కజొన్నలను పరిశీలించిన చైర్మన్.

కేసముద్రం, అక్టోబర్ 13(పల్లె వెలుగు ఆదివారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లో తడిసిన మొక్కజొన్నలను సోమవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరిశీలించి, రైతులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చైర్మన్ తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## నకిలీ మద్యం పాలసీ సూత్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలి : డాక్టర్ సుధీర్ దారా

వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. ప్రజల ప్రాణాలను బలి కొంటున్న కూటమి ప్రభుత్వం.



నందికొట్కూరు అక్టోబర్ 13 (పల్లె వెలుగు చంద్రబాబు కూటమి ప్రభుత్వం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుందని, గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా నకిలీ మద్యం ఏరులై పారుతుందని, బెల్ట్ షాపు ఉంటే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు నీటి మీద బుడగలు లాంటివని, నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న బడా బాబులను కటకటాల్లో నెట్టేంతవరకు వైసిపి పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా హెచ్చరించారు. సోమవారం వైయస్సార్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ నకిలీ మద్యం విధానాన్ని వ్యతిరేకిస్తూ నందికొట్కూరు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా ఆధ్వర్యంలో అంబేద్కర్ మరియు పటేల్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి రోడ్డుపై నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ దారా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉంటే బెల్టు తీస్తానన్న మాటలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాలలో విచ్చలవిడిగా ఎక్కడ చూసినా టిడిపి నాయకుల కన్ను సన్నల్లో బెల్ట్ షాపులలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు నకిలీ మద్యం తయారుచేసి కీలక పాత్రధారులుగా మారి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎక్సైజ్ కార్యాలయం నందు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను మరియు పరిమిట్ రూములను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు. నకిలీ మద్యం తయారుచేసి అమ్మడంలో కీలక పాత్రధారులను అరెస్టు చేయకపోతే ప్రజల తరఫున వైసిపి పార్టీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ ఎస్సై కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పుల్యాల దివ్య, కరిమునిస, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జల రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం వెంకటరమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, రాష్ట్ర నాయకులు మన్సూర్ , వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష, వైసీపీ నాయకులు ఓబులేష్, కౌన్సిలర్ రహిమాన్, షేక్ నాయబ్, నాయకులు అబూబకర్, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్కెట్ రాజు, యూత్ పట్టణ అధ్యక్షుడు లడ్డు, వైసిపి రాష్ట్ర విద్యార్థి యువత నాయకులు మాధురి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సురేష్,శాతనకోట సర్పంచ్ జనార్దన్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ ఫైవ్ రమణ, వివిధ మండలాల నాయకులు మరియు మహిళా విభాగం నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి



నందికొట్కూరు అక్టోబర్ 13( పల్లె వెలుగు) ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని లక్ష్యమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో 10 లక్షల ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ దాసు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో వాటర్ ప్లాంట్ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి నియోజకవర్గంలో సురక్షితమైన నీరు ప్రజలకు అందించాలన్న సదుద్దేశంతో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందించడమే కాకుండా మెరుగైన మౌలిక వసతుల సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కౌన్సిలర్ చాంద్ బాషా, లాలూ ప్రసాద్, వార్డ్ ఇన్చార్జిలు ఉస్మాన్ బేగ్, సప్తి సత్యనారాయణ, వి ఆర్ శ్రీను, మోటు మురళి, గుణశేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు ఆర్టీసీ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి.

వేటూరి రంగస్వామి. జిల్లా కార్యదర్శి డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్.



నందికొట్కూరు అక్టోబర్ 13( పల్లె వెలుగు ) రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ బీఈడీ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టి, నందికొట్కూరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న షిరిడి సాయిబాబా, శివ సాయి కృష్ణ బీఈడీ కళాశాలల గుర్తింపును రద్దు చేసి సీజ్ చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బీఈడ్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ జిల్లా కార్యదర్శి వేటూరి రంగస్వామి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ సోమేశ్వరమ్మకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న షిరిడీ సాయిబాబా, శివ సాయి కృష్ణ బీఈడీ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు అన్నారు. కళాశాలకు సొంత భవనం లేకుండా, తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తూ, స్థానిక విద్యార్థులకు చదువుకునేందుకు సీట్లు కల్పించకుండా, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తూ వేలాది రూపాయలు వసూలు చేసి దోచుకుంటున్నారని వారిపై రాయలసీమ యూనివర్సిటీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రియాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన: క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్



అమరాపురంపల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ 13: మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామపంచాయతీ సమీపంలో హంద్రీనీవా కాలువ పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి ఆ పనులను మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ తోటి సన్నిహితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి గత వారం రోజుల నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు వస్తున్నాయి. ఇప్పటికే మానూరు చెరువు నిండి హేమ సముద్రం చెరువుకు వస్తున్నాయి. అది కూడా ఇంకా మూడు నాలుగు రోజుల్లో పూర్తిగా నిండిన తర్వాత అమరాపురం మండలం హాలకూర్ చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు, అమరాపురం మండలం పోలీపేరుకు వస్తున్న సందర్భంగా ఎంతో హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. అనంతరం అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు తొరకడం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని,వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాపనకు ముస్తాబయితున్న నవగ్రహ మండపం

**ప్రతిష్టాపన లో భాగంగా అన్నప్రసాధన వితరణకు ముందుకు వచ్చిన దాతలు**



**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.పూజ అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించిన గణపతి శివలింగ సహిత నవగ్రహ అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయంలో నవగ్రహ మండపాన్ని నిర్మించడం జరుగుతుంది.ప్రతిష్టాపన మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేయడం జరుగుతుంది.అదేవిధంగాప్రతిష్టాపన మహోత్సవం రోజు అన్నప్రసాదానికి దాతలు తాళ్లపల్లి కిరణ్మై రాజన్న దంపతులు ముందుకు రావటం జరిగింది.అదేవిధంగా ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ పండగ లాగా జరుపుకుంటూ ప్రతి ఒక్కరూ తారతమ్యాలు లేకుండా ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని తెలిపారు.

## సింగరేణి సేవా సమితి ఉచిత శిక్షణ కోర్సులకై ఫ్యాకల్టీ ల ధరఖాస్తుల స్వీకరణ




**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి విద్యా కోర్సులైన కంప్యూటర్ (డిటిపి), మగ్గం వర్క్,స్పోకెన్ ఇంగ్లీష్,బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ ,మల్టీ మీడియా,జ్యూట్ బ్యాగ్,(ఓసి ప్రభావిత గ్రామాల మహిళలకు టైలరింగ్) వంటి కోర్సులను నేర్పించుటకు ఫాకల్టీ గా పని చేయుటకు ఆసక్తి,అర్హతఅనుభవం గలవారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ కే. మారుతి తెలియ జేసారు.అర్హత మరియు ఆసక్తి కలిగిన ఫ్యాకల్టీ సభ్యులు 25 తేదీన ధరఖాస్తులు చివరి తేదిగా నిర్ణయించారు. తమ యొక్క దరఖాస్తులను తగిన అర్హత,అనుభవాల,దృవపత్రలను,జతపరిచి పర్సనల్ విభాగం నందు అందజేయగలరని వారు తెలిపారు .

## సీఎం రేవంత్ రెడ్డికి నిశ్చితార్థ ఆహ్వాన పత్రిక అందించిన.. ఆచారి..!

**ఆమనగల్లు, అక్టోబర్ 13, పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి సొంత నివాసంలో కలిసి తన కుమారుని నిశ్చితార్థానికి రావాలని ఆహ్వానించిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆచారి తన కుమారుడైన తల్లోజు భరత్ నిశ్చితార్థం ఈనెల 31న జరుగుతున్నందున సీఎం ని రావాలని కోరారు. అనంతరం.. ఆమనగల్లు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, నాలుగు మండలాలకు కూడలి అయినటువంటి ఆమనగల్ లో సబ్ రిజిస్టర్, ఎస్. టి .ఓ, మరియు ఆర్.టీ.ఏ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ ఆలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో డీఎస్పీ సంపత్ రావు మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

**సీఐ, మల్లేష్ యాదవ్ఎస్సై బి ,అశోక్**



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 13**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు వార్షిక తనిఖీలో భాగంగా భూపాలపల్లి సబ్ డివిజన్ %ఋూ% ఏ, సంపత్ రావు, ను చిట్యాల %జ×% , మల్లేష్ మరియు %ూనూ% బోరగల అశోక్ స్వాగతం పలికారు , ఇట్టి తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ యొక్క సిబ్బంది కిట్ ను పరిశీలించి అనంతరం పోలీస్ స్టేషన్లో డ్యూటీ చేస్తున్న సిబ్బందికి సంబంధించిన వివరాలు, వారి యొక్క సమస్యలు తెలుసుకుని తగు సూచనలు చేశారు అలాగే స్టేషన్లోని పలు రికార్డు లను డ్యూటీ రోస్టర్, విలేజ్ హిస్టరీ, ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, రిసెప్షన్ రిజిస్టర్, జనరల్ డైరీ, వివిధ రికార్డు లను పరిశీలించి మండలం లోని రౌడీ షీట్లు , సస్పెక్ట్ షీట్ ల వివరాలు అడిగి తెలుసుకున్నారు , అనంతరం సిబ్బంది తో పిర్యాదు దారు లతో వారి సమస్యల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని మరియు బ్లూ కోల్ట్ సిబ్బందిని 100 డయల్ విషయం లో ఆలస్యం చేయకూడదు అని నిత్యం గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని సూచించారు, ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## శాసనమండలి ప్రతిపక్ష నేత అలాగే తెలంగాణ రాష్ట్రం మొదటి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలు




**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 13** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ,శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వర్షంలో సైతం కేకు కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చదువు అన్నా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా,స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని, ముఖ్యంగా మొగుళ్ళపల్లి మండల అభివృద్ధి ఎంతగానో జరిగిందని వారన్నారు ఇలాంటి పుట్టినరోజులు వేడుకలను మధుసూదన చారి మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు అతనికి నిండు నూరేళ్లు వయసు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు రానున్న రోజుల్లో మళ్ళీ బి ఆర్ఎస్ జెండా భూపాలపల్లిలో ఎగరవేయాలని , కోరారు ఈ జన్మ దిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దానవే న రాములు ,దార్ల ఆనంద్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిమల్ల రమేష్, దేవునూరి కుమార్ , మహేందర్ ,బిక్షపతి రామస్వామి, సాంబయ్య, సురేష్, వెంకటేష్ ,జగన్, శనిగరపు శ్రీనివాస్, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైరవీలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని, జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ నిర్వహించారు.ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ,సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు,ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి,సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో విడిదినేని అశోక్





**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు,అభిప్రాయాలకు న్యాయం చేయాలని,పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గణపురం మండలం బుద్ధారం చెందిన ఆయన గ్రామస్థాయి నుండే ప్రజలకు సేవ చేస్తూ 2006లో బుద్ధారం గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం తన సేవలు మండల ప్రజలు గుర్తించి మండల వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులు చేసిన. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిల్చానని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ విధంగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి తగిన మద్దతును ఇవ్వాలని అశోక్ విజ్ఞప్తి చేశారు

## మహిళ సాధికారికత ద్వారానే దేశాభివృద్ధి

**ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ సరస్వతి**




**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రీజినల్ డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికా సాధికారత ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమని , సమాజంలో నెలకొన్న లింగ వివక్షతను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని , బాలికల హక్కు లను అందరికీ తెలిసేలా చైతన్యం పరిచే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరు తీసుకోవాలని అలాగే బాలిక హక్కులను విగాథ పరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వాటిని కాపాడేటందుకు ఉన్న చట్టాలను కూడా బాలికలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని చెబుతూ ఈ సందర్భంగా సమాజంలో వివిధ ఉన్నత స్థానాలలో ఉన్న మహిళల గురించి ప్రస్తావిస్తూ దేశ ప్రథమ పౌరురాలిగా ఒక మహిళ ఉండడం గర్వకారణమని తెలియజేశారు.ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థులు చెడిపోయే ప్రమాదం ఉన్నందున వారికి ఏది మంచో ఏది చెడు తెలుసుకునేలా విచక్షణ జ్ఞానాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులను కోరారు.సీఎంఓ సామల రమేష్ మాట్లాడుతూ బాలికల పరిరక్షణ కోసం ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం మూడు నెలలు స్వీయ రక్షణ కోసం కరాటే శిక్షణ ఇస్తున్నారని అలాగే ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అందించే అన్ని సంక్షేమ పథకాలను ఉపయోగించుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ అమ్మాయి చదువు అవనికి వెలుగని గ్రామంలో ఉన్న అందరూ బాలికలు విద్యను అభ్యసించేలా చూడాలని తద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో అందరిని చైతన్యపరిచేలా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామ కూడలిలో బాలికా సాధికారికత గురించి అవగాహన కల్పించారు.మరియు కొన్ని అంశాలలో క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సుబ్రహ్మణ్యం,ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులువెంకటేశ్వర్లు,సుభాకర్ రెడ్డి,జయప్రకాశ్, రియాజ్,అరుణ, పాల్గొన్నారు.

## ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదు జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు,విద్యా సంస్థలు,వసతి గృహాలు,అలాగే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు,సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన,ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com